గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 119, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, మంగళవారం - 034- జూన్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ఏపీలో వచ్చే 5 రోజులు జోరు వర్షాలు..




ఏపీతో పాటు తెలంగాణలో కూడా రుతుపవనాలు

అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం

అమరావతి: నైరుతి ఋతు పవనాలు ఏపీలో చురుగ్గా విస్తరి స్తున్నాయి. మరింత ముందుకు కది లేందుకు అనుకూల అవకాశాలు కని పిస్తున్నాయి. ఇప్పటికే ఏపీలో రాయలసీమ, దక్షిణ కోస్తాలోని కొంత భాగానికి మిగతా..2లో

# ఐదారు గంటల్లోనే తొలి ఫలితాలు వచ్చేస్తాయి: ఏపీ సీఈవో మీనా




అమరావతి: నేడు (జూన్ 4) సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం సర్వం సిద్ధమైందని ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్ కుమార్ మీనా వెల్లడించారు. కౌంటింగ్ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. నేడు ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలవుతుందని చెప్పారు. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు చేపడతారని, ఆ తర్వాత 8.30 గంటల నుంచి ఈవీఎంలో నిక్షిప్తమైన ఓట్లను లెక్కిస్తారని మీనా వివరించారు. మొదట నరసాపురం, కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గాల ఫలితాలు వెలువడనున్నాయని తెలిపారు. ఈ రెండు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు 13 రౌండ్లలోనే పూర్తవుతుందని చెప్పారు. అటు, చంద్రగిరి, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గాల ఫలితాలు అన్నిటికంటే ఆఖరున వెలువడతాయని, ఈ రెండు నియోజకవర్గాలకు సంబంధించి 29 రౌండ్ల పాటు ఓట్లను లెక్కిస్తుండడమే అందుకు కారణమని ముఖేశ్ కుమార్ మీనా వివరించారు. దాదాపు అన్ని నియోజకవర్గాల తుది ఫలితాలు మిగతా..2లో

ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలకు, 25 లోక్ సభ స్థానాలకు మే 13న పోలింగ్

రాష్ట్రంలో రేపు కౌంటింగ్

తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం చేశామన్న సీఈవో ముఖేశ్ కుమార్ మీనా




# ఇది సెట్ బ్యాక్ .. అధికారం మాదే !

"తెలంగాణ వస్తుందని ఎవరూ కల కూడా కనలేదు

15 ఏళ్ల పోరాటం తర్వాత తెలంగాణ వచ్చింది

బీఆర్ఎస్‌ను ఖతం చేస్తామని కొందరు అంటున్నారు

తెలంగాణకు బీఆర్ఎస్ రక్షణ కవచం అని కేసీఆర్

25 ఏళ్ల ప్రస్థానమున్న పార్టీని ఖతం చేయగలరా..?

హైదరాబాద్ : "తెలంగాణ వస్తుందని ఎవరూ కల కూడా కనలేదు. 15 ఏళ్ల పోరాటం తర్వాత తెలంగాణ వచ్చింది. బీఆర్ఎస్‌ను ఖతం చేస్తామని కొందరు అంటున్నారు. ఇవన్నీ తాత్కాలిక సెట్‌బ్యాక్ మాత్రమే. మళ్లీ మేం అధికారంలోకి వస్తాం. అందులో 100శాతం అనుమానం లేదు. 25 ఏళ్ల ప్రస్థానమున్న పార్టీని ఖతం చేయగలరా..? పదేళ్లు విపక్షంలో ఉన్న కాంగ్రెస్ ఖతమైందా.. ? ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే మనదే అధికారం" అని బీఆర్ఎస్ మిగతా..2లో

## రేవంత్ రెడ్డి సీఎం కావచ్చు.. కానీ ఎన్నటికీ ఉద్యమకారుడు కాలేడు




హైదరాబాద్ : రేవంత్ రెడ్డి సీఎం కావచ్చు.. కానీ ఎన్నటికీ ఉద్యమకారుడు కాలేడని బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన ద్రోహిగానే చరిత్రలో మిగిలిపోతాడే తప్ప.. ఏనాటికీ ఉద్యమకారుడు కాలేడని విమర్శించారు. ఉద్యమకారులన్న ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ మిగతా..2లో

## సుప్రీంకోర్టులోనూ వైసీపీకి ఎదురుదెబ్బ




- పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు అంశంలో జోక్యానికి సర్వోన్నత న్యాయస్థానం నిరాకరణ
- వైసీపీ వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ను తోసిపుచ్చిన వైనం
- ఇప్పటికే అధికార పార్టీ వాదనలను తిరస్కరించిన ఏపీ హైకోర్టు

## పోటాపోటీ ఉన్న నియోజకవర్గాల్లో నిర్లక్ష్యం వద్దు




అభ్యర్థులు, ఇంఛార్జులు, మంత్రులు, ఏఐసీసీ సెక్రటరీలతో జూమ్ మీటింగ్

కౌంటింగ్ సమయంలో అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని సూచన

ప్రతి ఒక్కరి దగ్గర 17సీ లిస్ట్ ఉండేలా చూసుకోవాలన్న పీసీసీ చీఫ్

ఈవీఎం ఓట్లకు, 17సీ లిస్ట్ ఓట్లకు తేడా వస్తే వెంటనే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచన

# లబ్‌డబ్.. లబ్‌డబ్..
# ఏపీ ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ

- మరో 24 గంటల్లో ఓట్ల లెక్కింపుకౌంటింగ్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేస్తున్న అభ్యర్థులు
- సర్వేలు చెప్పినవన్నీ నిజమైపోవు..
- అలాగని వాటిని నమ్మకుండా ఉండలేం.
- ఎప్పుడూ ఇంత టెన్షన్ చూడలేదు.




అమరావతి : సార్వత్రిక ఎన్నికల సమరంలో నెలలు తరిగిపోయాయి.. వారాలు కరిగిపోయాయి.. ఇక గంటలే మిగిలాయి. మరో 24 గంటల్లో ఓట్ల లెక్కింపు మొదలుకానుండడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇన్నాళ్లు గెలుపు ధీమా వ్యక్తపరిచిన అభ్యర్థుల గుండెలు లబ్‌డబ్.. లబ్‌డబ్ అంటూ వేగంగా కొట్టుకుంటున్నాయి. బరిలో నిలిచేవారే కాదు.. తమ అనుచరులు పార్టీ కార్యకర్తలదీ అదే పరిస్థితి. మిగతా..2లో

## దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీల హవా




ఢిల్లీ: రెండు నెలల కిందటే ఇంట్లో వండి తాజాగా వడ్డించిన వంటకాలే 'ఎగ్జిట్ పోల్స్' అంటూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ తేల్చిచెప్పారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు విలువే లేదని కొట్టిపారేశారు. గత ఎన్నికల సందర్భంగా ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజం కాలేదని దీదీ గుర్తుచేశారు. ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీల హవా కొనసాగిందని, ఫలితాల్లో ఆ విషయం బయటపడుతుందని జోస్యం చెప్పారు. మిగతా..2లో

# బదిలీలకు వేళాయే...!

- కింది స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు..
- జూన్ రెండో వారంలో స్థానభ్రంశం..!
- ఎన్నికల కోడ్ ముగిశాక ప్రక్రియ షురూ




హైదరాబాద్ : అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల నిర్వహణ ముగుస్తున్న నేపథ్యంలో అధికారుల స్థాన చలనానికి రంగం సిద్ధమవుతోంది. ఎన్నికలు పూర్తి కావడం, రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు సంసిద్ధంగా ఉండటంతో అధికారుల బదిలీలకు గ్రీన్ సిగల్ వచ్చినట్టు తెలుస్తోంది. లోక్సభ ఎన్నికల ఫలితాలు 4వతేదీన వెలువడనున్నాయి. మిగతా..2లో

## ప్రపంచ రికార్డు సృష్టించిన భారత ఓటర్లు




- ఈ ఎన్నికల్లో ఓటు వేసిన 64.2 కోట్ల మంది భారతీయులు
- రికార్డుస్థాయిలో 31.2 కోట్ల మంది మహిళలు ఓటు వేశారన్న ఈసీ
- హింస లేకుండా జనరల్ ఎలక్షన్స్ జరగడం ఇదే మొదటిసారన్న రాజీవ్ కుమార్
- లోక్‌సభ ఎన్నికల వేళ పది వేల కోట్ల నగదును సీజ్ చేసినట్లు వెల్లడి

## సోషల్ మీడియాలో బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు




ఏపీలో నేడు (జూన్ 4) ఓట్ల లెక్కింపు

డీజీపీ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల

కౌంటింగ్ తర్వాత అంతు చూస్తామంటూ పెట్టే పోస్టులపై పోలీస్ నిఘా

పోస్టులు పెట్టే వారిని, వారిని ప్రోత్సహించే వారిని కూడా వదలబోమన్న డీజీపీ

## ఘనంగా బూరం సంజీవ్ జన్మదిన వేడుకలు



మెట్ పల్లి **(గౌతమ్ న్యూస్ ):** టీయూడబ్ల్యూజే (ఐ జె యు) ప్రింట్ మీడియా మెట్ పల్లి జనరల్ సెక్రటరీ, ప్రజా కలం దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బూరం సంజీవ్ పుట్టినరోజు వేడుకలు సోమవారం మెట్ పల్లి లో ఘనంగా నిర్వహించారు. బూరం సంజీవ్ పుట్టినరోజు సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు మీడియా సహెూదరులు బూరం సంజీవ్ తో కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకొని జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు మహమ్మద్ అజీమ్, మాక్సుద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెట్ పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బర్ల సాయన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మమ్మద్ షాకిర్ సిద్ధికి హుస్సేని, బర్ల ప్రదీప్, బర్ల దిలీప్ పానుగంటి మహేందర్, బర్ల వినోద్, బర్ల ప్రదీప్, మున్సిపల్ లైసెన్స్ సర్వేయర్ మసూద్ అలీ, గోరుమంతుల రఘు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జయంతి సందర్భంగా మెట్‌పల్లిపట్టణం సివిల్ హాస్పిటల్ లో రోగులకు పండ్లను పంపిణీ



మెట్టుపల్లి**(గౌతమ్ న్యూస్ ):** దివంగత నేత మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జయంతి సందర్భంగా మెట్‌పల్లిపట్టణం సివిల్ హాస్పిటల్ లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం జాకీర్ మాట్లాడుతూ ప్రజా రాజకీయాల్లో చురుకైనా నాయకుడుగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి సుప్రీంకోర్టు న్యాయవాది మెట్పల్లి మాజీ ఎమ్మెల్యే కోమిరెడ్డి రాములు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు ఈ సందర్భంగా నిరుపేదలకు ఆయన చేసిన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జాహెద్, అబూబకర్, సులేమాన్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గాలికి వదిలేసిన అంగన్వాడి కేంద్రం

### అంగన్వాడి కేంద్రంలో సౌకర్యాలు మోక్షం ఎప్పుడు...?
### అంగన్వాడి కేంద్రాలు పట్టించుకునే నాథుడు ఎవరు...?
### అంగన్వాడి కేంద్రంపై అధికారులకు ఇంత నిర్లక్ష్యమా...?




టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** టేకులపల్లి మండల కేంద్రంలోని గోలీయ తండా గ్రామపంచాయతీలో ఉన్న సబ్ స్టేషన్ కాలనీలో ఉన్న వాగోడు తండా అంగన్వాడీ కేంద్రంలో రాత్రి కురిసిన వర్షానికి అంగన్వాడీ కేంద్రం లో మొత్తం నీరు చేరింది దాంతో అంగన్వాడీ కేంద్రంలో ఉన్న వస్తువులు మొత్తం నీట మునిగి పనికిరాకుండా పోయాయని గ్రామస్తులు చెబుతున్నారు. దీనికి సంబంధించిన అధికారులు కానీ కనీసం బాధ్యత లేకుండా నడుస్తున్నారని ఇప్పటికైనా అధికారులు అంగన్వాడి కేంద్రాన్ని పట్టించుకోవాలని గ్రామస్తులు చెబుతున్నారు. అంతేకాకుండా దీనికి సంబంధిత అధికారులకు గానీ పంచాయతీ అధికారులకు గానీ కార్యదర్శులకు గానీ స్పెషల్ అధికారులకు గానీ ఎన్నిసార్లు విన్నవించిన ఎవరు పట్టించుకోవడం లేదు అందులో భాగంగానే అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ సరఫరా కూడా లేదు సంబంధిత అధికారులే దీన్ని చర్యలు తీసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులు గ్రామస్తులు వేడుకుంటున్నారు.


## మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జయంతి




మల్లపూర్ **(గౌతమ్ న్యూస్ ):** మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొమిరెడ్డి రాములు గారి జయంతిని పురస్కరించుకొని మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ బోయిని హన్మాండ్లు మాట్లాడుతూ స్వర్గీయ కొమిరెడ్డి రాములు గారిని స్మరించుకుంటూ మల్లాపూర్ మండల్ కు వరూ చేసిన పలు అభివృద్ధి పనులను వారు నడిపిన రాజకీయాన్ని స్మరించుకుంటూ వారి ఆశయాలను అనుసరించాల్సిన అవసరం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో పుంద్ర శ్రీనివాస్ రెడ్డి ఎంపీటీసీ మరిపెల్లి సత్తమ్మ మల్లయ్య జావిడి రాజారెడ్డి కోటగిరి ఆనంద్ గౌడ్ కొంపల్లి రాకేష్ ఎర్ర భూమయ్య బండారి రమేష్ భైరవేణి శశి గౌడ్ లక్పతి రెడ్డి నూతిపెల్లి రాజాం శ్రీనివాస్ రెడ్డి మంగలి రాములు కార్యకర్తలు పాల్గొన్నారు

## నిరుపేదలకు నిత్యవసర వస్తువులు పంపిణి చేసిన

### ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత భూక్యా బాలు నాయక్




(గౌతమ్ న్యూస్ ): గ్లోబల్ పీస్ ఫౌండేషన్, బాలు నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ సామాజిక వేత్త అందరివాడు, మహాత్మ గాంధి జాతీయ అవార్డు గ్రహీత, తెలంగాణ స్టేట్ సేవా రత్న అవార్డు గ్రహీత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత, మహాత్మ జ్యోతి రావు పూలే జాతీయ అవార్డు గ్రహీత, లైఫ్ టైమ్ గోల్డెన్ అచీవ్మెంట్ అవార్డు గ్రహీత, నేషనల్ యూనిటీ అవార్డు గ్రహీత, మదర్ థెరిసా మెమోరియల్ జాతీయ అవార్డు గ్రహీత, ప్రపంచ శాంతి అవార్డుల గ్రహీత భూక్యా బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మహబూబాబాద్ లోని స్థానిక కురివి గేట్ పై ఓవర్ బ్రిడ్జి క్రింద తలదాచుకోని జీవనం గడుపుతున్న నిరుపేదలకు అనాథలకు వితంతువులకు వృద్ధులకు వికలాంగులకు బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు ఇలాంటి వారికి సహాయం చేసినప్పుడే సమాజం మనుగడ సాధిస్తుందన్నారు, ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు దాతలు ముందుకు వచ్చి ఇలాంటి నిరుపేదలను ఆదుకోవాలని కోరారు, వీరి కొరకు రాష్ట్ర ప్రభుత్వం నివాస గృహాలు కట్టించి వీరి పిల్లలకు ఉచిత విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ వేణు గోపాల్ నాయక్, భూక్యా సురేందర్ నాయక్, భూక్య సురేష్, సాయి, భరత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యం!!


## రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరాకు ప్రభుత్వం సిద్ధం!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ షాపుల్లో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడానికి ప్రభుత్వం శరవేగంగా అడుగులు ముందుకేస్తుంది, కడు పేదరికంతో తినడానికి తిండి లేక పస్తులు ఉంటున్న పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అందరూ సమానమే అనే లక్ష్యంతో పేద ప్రజలు ఆకలితో అలమటించకుండా ప్రతి ఒక్కరు సన్న బియ్యం తో కడుపునిండా ఆహారం తినాలని ప్రభుత్వం ఎంతో సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల క్యాబినెట్ సమావేశంలో రేషన్ షాప్ లో సన్నబియ్యం పంపిణీ



చేపట్టాలని అధికారులు ఆదేశించడం గొప్ప విశేషం అంతేకాక రాష్ట్రంలో కోన మైసూర్ వరి పంటకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తూ క్వింటాలు వట్లకు 500 రూపాయలు బోనస్ ప్రకటించడం కూడా ఇందుకు నిదర్శనం అని చెప్పవచ్చు , రైతులు సోనా మైసూరి పంటలు పండించి ప్రభుత్వానికి గిట్టుబాటు ధరకు అమ్మడం వల్ల ఒకపక్క రైతు లాభం పొందడమే కాక రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేపట్టడానికి సులువుగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తుంది, ఇందులో భాగంగానే సోనా మైసూర్ పంటకు ప్రభుత్వం బోనస్ ప్రకటించింది, మంత్రి తుమ్మల నాగేశ్వరావు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సన్న బియ్యం పంపిణీ పై యుద్ధ ప్రాతిపదికను చర్యలు తీసుకుంటున్నారు, గతంలో దారిద్రియ రేఖకు దిగున ఉన్న పేద ప్రజలకు గత ప్రభుత్వాలు రేషన్ షాపుల్లో నిత్యావసర వస్తువులతో పాటు సన్నబియ్యాన్ని పంపిణీ చేయకపోవడం పేద ప్రజలు ఆకలితో అలమటిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది, పేద ప్రజల జీవన విధానంలో మార్పు రావాలని వారి మనగడం కోసం ఆహార ధాన్యాలు అందించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయం, రైతులు పండించిన సన్నబియ్యాన్ని రేషన్ షాపులో సరఫరా చేయుటకు గతంలో ఏ ప్రభుత్వం చేయని సహాసాని గొప్ప నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకోవడం వల్ల లక్షలాదిమంది పేద కుటుంబాలు ఆకలితో అలమటించకుండా కడుపునిండా సన్న బియ్యంతో జీవితాలతో వెలుగు నింపాలని ప్రభుత్వం భావిస్తుంది, అంతేకాక టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 9 సంవత్సరాల కాలం పాటు రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయకపోవడం వల్ల రేషన్ కార్డుకు నోచుకోని అభాగ్యులు అమాయక ప్రజలు ఆహార భద్రతకు ఆహార ధాన్యాలకు దూరమైపోతున్నారని ప్రభుత్వం భావించి త్వరలోనే కొత్త రేషన్ కార్డులను కూడా మంజూరు చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది, కొత్త రేషన్ కార్డులతో పాటు గతంలో ఇచ్చిన రేషన్ కార్డులలో కూడా మార్పులు చేపట్టి వాటి స్థానంలో కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం పేద ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుంది, మొత్తం మీద రేషన్ షాపుల్లో సన్న బియ్యం సరఫరాతో పాటు కొత్త రేషన్ కార్డులు




పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సనాలు చేయడం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో ఆనందాలు వెల్లు విరుస్తున్నాయి, ఈ కార్యక్రమం సాధ్యమంత త్వరగా ప్రభుత్వం చేపట్టడానికి ముందుకు సాగుతుంది,

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.




ఏటూరునాగారం (ములుగు)**(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలని చెరువులు, కుంటలు, ప్రాజెక్ట్ ల నీటి నిల్వల సామర్థ్యం పై నివేదికలు సమర్పించాలి. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (02), ఉద్యోగాలకు



సంబంధించినవి (03), పెండింగ్ బిల్లులకు సంబంధించినవి (04), ఇతర శాఖలకు సంబంధించినవి (4), మొత్తం (13) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి లతో కలిసి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని చెరువ్వులు, కుంటలు, ప్రాజెక్ట్ ల మరమత్తులు నివేదికలు వాటి ప్రస్తుత నీటి నిలువ సామర్థ్యం , పూర్తి నీటి నిల్వ సామర్థ్యం తదితర వివరాలు వెంటనే నివేదిక సమర్పించాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు పంపిణీ చేసే బియ్యం, ఇతర నిత్యవసర సరుకులు వచ్చే మూడు నెలలకు సరిపోయే విధంగా డీలర్లు స్టాక్ నిల్వలు సిద్ధంగా ఉంచుకోనే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలం లో సీజనల్ వ్యాధుల పై వైద్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండాలని , మందుల కొరత లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ శ్రీనివాస్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డి ఎం సివిల్ సప్లయి రాంపతి, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి



తుల రవి, డి ఈ ఓ పాణిని, డి సి ఓ సర్దార్ సింగ్ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.
### శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులకు మెమొంటోలు అందజేసిన జిల్లా కలెక్టర్.

ఏటూరునాగారం **(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ



క్రీడాకారులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం డి వై ఎస్ ఓ ఆధ్వర్యంలో ఏటూరు నాగారం క్రీడా ప్రాంగణం లో ఏర్పాటు చేసిన హ్యాండ్ బాల్ వేసవి శిక్షణ శిబిరం లో శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులకు కలెక్టరేట్ ప్రాంగణంలో



జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉండే క్రీడాకారులను దృష్టిలో ఉంచుకొని ములుగు జిల్లాలో 10 వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేశామని వీటిలో మొత్తం 332 మంది క్రీడాకారులు శిక్షణను పూర్తి చేసుకున్నారని వారిలో 189 మంది బాలురు, 143 మంది బాలికలకు నెలరోజులపాటు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. వేసవి శిక్షణ శిబిరాలను గ్రామీణ ప్రాంత క్రీడాకారులు పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారని, శిక్షణ శిబిరాలలో మెలుకువలు నేర్చుకున్న క్రీడాకారులు రాష్ట్ర మరియు జాతీయస్థాయి క్రీడలలో ప్రతిభ కనబరుస్తున్నారని అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదిగే విధంగా ప్రయత్నించాలని మీ గ్రామానికి మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం ఇంచార్జీ జిల్లా యువజన క్రీడా అధికారి తుల రవి మాట్లాడుతూ జిల్లా



కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో వాలీబాల్, హ్యాండ్ బాల్, కబడ్డీ, టైక్వాండో, సైక్లింగ్, బాక్సింగ్, జిమ్నాస్టిక్స్, క్రికెట్ క్రీడాంశాలలో 10 వేసవి శిక్ష శిబిరాలను ఏర్పాటు చేశామని క్రీడాకారులకు శిక్షణ అందించడానికి 10 మంది శిక్షకులను నియమించామని ఈ శిక్షణ శిబిరాలలో మొత్తం జిల్లా వ్యాప్తంగా 332 మంది క్రీడాకారులు పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ తుల రవి , డి పి ఆర్ ఓ రఫిక్ , ఎల్ డి ఎం రాజ్ కుమార్ హ్యాండ్ బాల్ కోచ్ పి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పెనాల్టీలు రద్దు చేయాలి, జీతాలుపెంచాలి

### పిఎస్ సిడబ్ల్యూయు ఐఎఫ్ టియు, డిమాండ్, జీతం చిట్టీలు ఇవ్వాలి
### రాష్ట్రఅధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి

టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** టేకులపల్లి ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్ టుయు ఇల్లందు బ్రాంచ్ కమిటీ ఆందోళన లో పిలుపులో భాగంగా,సోమవారం సింగరేణి హైటెక్ కాలనీలో సివిల్ సూపర్వైజర్ రాజేష్ కు కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు, అనంతరం ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో ఏడు సంవత్సరాలుగా జీతాలు పెంచలేదన్నారు, సింగరేణి కాంటాక్ట్ కార్మికుల ఇన్సూరెన్స్ సర్కులర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల రెక్కల కష్టార్జితం తో సీఎం పిఎఫ్ కట్ చేసినా యాజమాన్యం మూడు సంవత్సరాల నుండి లెక్కలు చూపకపోవడం బాధాకరమన్నారు. డ్యూటీకి రాకపోతే ఆప్సేంట్ గా పరిగణించి జీతం ఇవ్వరు ఏ సంస్థలోనైనా కానీ సింగరేణిలో మాత్రం పెనాల్టీ వేసి వసూలు చేస్తున్నారు ఈ విధానాన్ని రద్దు చేయాలి, జీతం ఇచ్చే ముందు చిట్టీలు ఇవ్వాలి ఎంత జీతం ఉందో పిఎఫ్ పెన్షన్ కు ఎంత కట్ అవుతుందో కార్మికులకుతెలవాల్సినటువంటి అవసరం ఉన్నది. జీతాలు నెలలో మొదటి వారమే చెల్లించాలని యాజమాన్యం సర్కులర్ ఇచ్చిన కాంట్రాక్టర్లు మాత్రం తమ ఇష్టం వచ్చినప్పుడు జీతం



చెల్లిస్తున్నారని అట్లాంటి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు పాయం వెంకన్న యూనియన్ బ్రాంచ్ నాయకులు షేక్ షఫీ బాలు నాగమణి ఉప్పలయ్య పుల్లయ్య మంగయ్య రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య తీరేదన్నడు...

## జీతం కోసం పని చేస్తున్న అధికారులు.

## పబ్లిక్ హ్యాండ్ బోర్లులకు నిరుపయోగం, వీటికి మోటార్ల...!




టేకులపల్లి (గౌతమ్ న్యూస్ ): టేకులపల్లి మండలంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్యాలాలు నాయక్ ఆధ్వర్యంలో నీటి సమస్య పై నిర్వహించారు. అనంతరం లాలు నాయక్ మాట్లాడుతూ టేకులపల్లి పంచాయతీ, గోలియా తండా పంచాయితీ లో నిరుపయోగంగా ఉన్న హ్యాండ్ బోర్లు ఇంతవరకు ఎవరు పట్టించుకున్న నాథుడే లేకపోయా...! పలుమార్లు కార్యదర్శులకు తెలియపరిచిన ఇంతవరకు వాటి యొక్క రిపేరింగ్ అనేవి చేయకుండా కాలయాపన చేస్తూ నీటి కోసం ప్రజలను ఇబ్బంది పెడుతున్న, అధికారులు మండలంలో ఉన్న ఎంపీడీవో, ఎంపీ ఓ ల కు తెలియపరచినప్పటికీ, ఎటువంటి ప్రయోజనం లేకపోయిందని టేకులపల్లి మండల ప్రజలు వాపోతున్నారు. అయితే కొన్ని హ్యాండ్ బోర్లకు మోటర్లు అమర్చుకుంటూ , గ్రామానికి సంబంధించిన బోర్లలో ఒకరి స్వార్థం కోసం హ్యాండ్ బోర్లపై వాటర్ మోటర్లను అమర్చుకోవడం చట్టరీత్య నేరమని తెలిసినా, అవన్నీ పక్కకు పెట్టి ఎవరిష్టం అనుసారంగా వారు హ్యాండ్ బోర్లపై మోటార్లు అమర్చు చేసుకోవడం పై అధికారులు చర్యలు తీసుకోవడం వెనక ఏమీ అర్థం ఉన్నదని అడుగుతున్న టేకులపల్లి గ్రామ ప్రజలు, వాగొడ్డు తండాలోని అంగన్వాడీ కేంద్రంలో వర్షం వస్తే నీరు ఎటు పోకుండా అంగన్వాడి కేంద్రంలో ఉండడం వల్ల పిల్లలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని వాట్సాప్ నీటిని అక్కడ ఆగనివ్వకుండా చూడాలని వాగోడ్డు తండా ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు మూడు హుస్సేన్, బానోత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# మానుకోటలో దశాబ్ది ముగింపు ఉత్సవాలు పాల్గొన్న

## జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో



భాగంగా మహబూబాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారాస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత ఈ సందర్భంగా జాతీయ జెండాను మరియు భారాస పార్టీ జెండాను కవితమ్మ ఆవిష్కరించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల విషయ నివాళులర్పించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుని నివాళులు అర్పించారు. 1969 నుండి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పలువురు ఉద్యమకారులు ప్రముఖ న్యాయవాది కొండపల్లి కేశవ రావు, చెను పెద్దయ్య, చీకటి చంద్రయ్య, పర్కాల రవీందర్ సీనియర్ జర్నలిస్ట్ లను సన్మానించుకుని గౌరవించుకున్నారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ దశాబ్ది ముగింపు వేడుకలలో భాగంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు. దశాబ్ది కాలంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓర్వలేక ఎక్కడా లేని, అమలు కానీ ఆరు గ్యారంటీలను ప్రజల ముందు అబద్దాలు మాటలు చెప్పి గద్దెనెక్కింది. కానీ కెసిఆర్ ప్రజల కోసం నిరంతరం శ్రామికుడిగా పనిచేసి తెలంగాణని అభివృద్ధి బాటలో నడిపారు. జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గత పది సంవత్సరాల ముందు ఎలా ఉండే ఇప్పుడు ఎలా ఉంది. ప్రజలు ఈ మార్పును గమనిస్తూనే ఉన్నారు, ఉచితాలు అని చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసత్య ప్రచారాలు చేస్తూ, రైతులకు, శ్రామికులకు కావలసిన తెలంగాణ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇవ్వలేదు అని అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీమంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, భారాస ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివంపేటలో విద్యుత్ సమస్యలను పరిష్కరించండి!

## మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్!!



నర్సాపూర్(గౌతమ్ న్యూస్ ): శివంపేట్ మండల కేంద్రంలోనిన్న అకాల వర్షాల వల్ల ఈదురుగాలితో కరెంటు ఫోల్స్ వైర్లు తెగిపోవడం వల్ల పరిశీలనకు వచ్చిన కరెంటు కు సంబంధిత అధికారులు ఏడి, మరియు ఏయి.వారి వెంట తాజా మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్ కలిసి శివంపేట గ్రామంలో పరిశీలన చెయ్యగా తొమ్మిదో వార్డులో కరెంటు ఇబ్బంది ఉందని కోరగా ఏఈ, ఏడి,వెంటనే సంబంధిత ఒక ట్రాన్స్ఫార్మర్ ఇస్తారని హామీ ఇచ్చారు.వెంటనే స్పందించిన అధికారులకు తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు వారి వెంట శివంపేట తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్ మరియు వార్డు సభ్యులు ముయ్యడ్డి సింహం వంజరి కొండల్ పోచ గౌడ్ మరియు పబ్బ మహేష్ గుప్తా యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# తిరుమలగిరి మున్సిపాలిటీ మున్సిపల్ సిబ్బందికి రోడ్డు ప్రమాదంలో అపస్మారక స్థితికి గురైన సోములు



తిరుమలగిరి (గౌతమ్ న్యూస్ ): సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ రెండో గేటు ముందు వ్యర్థ పదార్థాలను,చెత్త , సేకరిస్తున్న వాహనంలో పనిచేస్తున్న బానోతు సోములు సిబ్బందిపై అధిక స్పీడ్ తో వచ్చిన టు ట్రావెలర్ వాహనం అతివేగంగా వచ్చి ఢీకొనడంతో తలకు బలమైన గాయాలు అపస్మారక స్థితికి గురైనారుతీవ్ర రక్తస్రావం తో సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కు అత్యవసర వైద్యానికి తరలించారు.ఘటన స్థలానికి చేరుకొని పోలీసులు పరిశీలన చేసి వాహనాన్ని పోలీస్ స్టేషన్ తరలించారు

# ఘనంగా ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన వేడుకలు....

## హెల్త్ క్యాంప్ కు తరలివచ్చిన ప్రజలు....

## తాజా మాజీ సర్పంచ్ జయశ్రీ శివశంకర్ రావు....


మెదక్,(గౌతమ్ న్యూస్ ): మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు సోమవారం హత్నూర మండల



కేంద్రంలోని హత్నూర గ్రామంలో మాజీ సర్పంచ్ జయశ్రీ శివ శంకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హత్నూర గ్రామ బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు కలిసి కేక్ కట్ చేసి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, నాయకులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా స్టార్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సంగారెడ్డి మరియు హత్నూర మాజీ సర్పంచ్ జయశ్రీ శివశంకర్ రావు ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఉచిత రక్త పరీక్షతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్యాంపుకు 275 మంది రోగులు చూపించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జయశ్రీ శివ శంకర్ రావు మాట్లాడుతూ హరీష్ రావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి నేతృత్వంలో




తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపి, అభివృద్ధి,సంక్షేమాలకు చిరునామాగా నిలిచిన హరీష్ రావు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజల దీవెనలతో హరీష్ రావు నిండు నూరేళ్లు జీవించాలని అన్నారు. హరీష్ రావు నాయకత్వంలో ప్రజల ఆశీర్వాదం ద్వారా ముందుకు సాగుతామని. రాబోయే కాలంలో తప్పకుండా బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుంది బిఆర్ఎస్ పాలనలో ప్రజలే అధిష్టానం అని అన్నారు. ప్రజలకు అండగా ఉండేది బిఆర్ఎస్ పార్టీనే అని అన్నారు.ఆ



భగవంతుడు హరీష్ రావుకు మరింత ధైర్యాన్ని మనోబలాన్ని ఇస్తూ



ప్రజల అండ దండలతో ముందుకు నడిపించే విధంగా నిండు నూరేళ్లు ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించామన్నారు.ఈ కార్యక్రమంలో స్టార్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ సందీప్, డాక్టర్ ఎస్తేరు, డాక్టర్ శ్రీకాంత్, కిషోర్, వంశీ తోపాటు మాజీ సర్పంచ్ మహంకాళి నాగేష్, మాజీ జెడ్పిటిసి మైసగళ్ళ ఆశయ్య, గొల్ల యాదయ్య, ఆకుల మానయ్య, నీరుడి యాదగిరి,సరాప్ మధు,కుమ్మరి కుంట సుధాకర్, మన్నే యాదగిరి, ఎండి కాజా, జహీర్, మహమ్మద్ సాబీర్, నందిగామ వినోద్ కుమార్, మన్నె దశరథ తోపాటు కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అలరించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ఆనందోత్సవంతో చిన్నపిల్లలుగా మారిన పూర్వ విద్యార్థులు

మానుకోట జిల్లా ((గౌతమ్ న్యూస్ ): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం శ్రీ వివేకానంద పాఠశాలలో 1989-98 మధ్య విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ 1998 బ్యాచ్ కి చెందిన విద్యార్థిని, విద్యార్థులు పెద్ద మొత్తంలో హాజరయ్యారు. అపూర్వ కలయికతో ఒకరోజు బాధలు తెలియని నవ్వులు, మౌనం తెలియని మాటలు, కోపం ఎరగని ప్రేమ, కష్టం ఎరుగని క్షణాలు కలుద్దాం మనందరం మరోసారి అంటూ విద్యార్థిని విద్యార్థులు గుర్తుంచుకున్నారు, జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాన ఆచార్యులు ఆకరపు విశ్వనాథం, పెద్ద శ్రీనివాస్, మంగిలాల్, ప్రభాకర్, రాణి, ఎద్దయ్య, వాణి, ధనలక్ష్మి, హాజరై మాట్లాడుతూ కాలం ఎంతో విలువైనదని తిరిగి పైన కాలం రావడం కష్టమని మీరందరూ చిన్ననాడు ఈ పాఠశాలలో గడిపిన క్షణాలు నాకు ఇంకా గుర్తుకొస్తున్నాయని ఆనాటి అల్లర్లు ఆనాటి ఆటలు నా మదిలో మెదులుతున్నట్లు మీరంతా భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చెందాలని



ఆశీర్వదిస్తున్నట్లు ఉపాధ్యాయులు అన్నారు, కార్యక్రమానికి ముందు

ఉపాధ్యాయులందరినీ పూర్వ విద్యార్థులు వేదిక మీదికి ఆత్మీయంగా స్వాగతించి మధురమైన మరిచిపోలేని వారికి సన్మానం చేయడం జరిగింది. ఈ తీయని వేడుకల్లో పూర్వ విద్యార్థులు చిదర కిషోర్, యాదా సంతోష్, మహిపాల్, భిక్షపతి, రాజారామ్, సుమన్, ఏకనాథ్, గీత, సంధ్య, స్వప్న, రాధిక, పాల్గొనగా భోజన సమయంలో చిన్ననాటి జ్ఞాపకాలు మాట్లాడుకుంటూ ఆత్మీయంగా పలకరించుకుంటూ అలనాడు అందరూ కలిసి ఒకే చోట భోజన సమయంలో చేసిన భోజనాన్ని గుర్తుచేసుకొని సంతోషపడ్డారు. అలాగే ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో కాలుష్యం బాగా పెరిగిపోయి గాలిలో ఉష్ణ శాతం పెరుగుతున్నందున వేసవి కాలంలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అవుతున్న తరుణంలో భవిష్యత్ తరాలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు హాజరైన స్నేహితులందరికి తోటి స్నేహితుడు కిషోర్ మొక్కలను అందచేశారు. కార్యక్రమానంతరం అందరూ కలిసి ఆటపాటలతో చిందులు వేయడం జరిగింది.

# కన్నన్న సేవలు మరువలేనివి

## అమరజీవి ప్రజానేత పార్థసారథి రెడ్డి (కన్నన్న) 10వ వర్ధంతి సభలో

## సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్ ): మానుకోట జిల్లా కేంద్రంలోని స్థానిక కురవి రోడ్ లో గల పార్థసారధి రెడ్డి కన్నన్న కాలనీలో సోమవారం సిపిఐ ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రజానేత పార్థసారధి రెడ్డి కన్నన్న పదవ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. కన్నన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడుతూ మానుకోట ప్రాంతంలో అనేక ఉద్యమాలలో కన్నన్న చెరగని ముద్ర వేశాడన్నారు ఈ ప్రాంతంలో భూ-పోరాటంలో వేలాదిమంది నిరుపేదలకు భూములు పంచిన ఘన చరిత్ర కన్నన్నది అన్నారు 1994 శాసనసభ ఎన్నికల్లో అప్పటి ఎమ్మెల్యే అభ్యర్థి గెలిపించడంలో కన్నన్న పాత్ర గొప్పదని అన్నారు. 1995 గ్రామపంచాయతీ ఎన్నికల్లో అప్పటి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిపించడంలో కన్నన్న పాత్ర గొప్పదని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో అనేక విద్యార్థి యువజన ఉద్యమాల్లో పాలుపంచుకున్నాడన్నారు, ఈ ప్రాంతంలో భూస్వాములకు వ్యతిరేకంగా ఆనాడు పోరాటం నిర్వహించారన్నారు. 2014 మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులు గెలవడంలో కీలక పాత్ర వహించాడని కొనియాడారు. సీకేఎం కాలేజీలో విద్యనభ్యసించి



తన స్నేహితులను ఎంతోమందిని కమ్యూనిస్టు ఉద్యమంలోకి తీసుకువచ్చిన చరిత్ర కన్నన్నది అన్నారు. ఈ ప్రాంతంలో ఎన్ని కేసులు బనాయించిన బెదరకుండా సిపిఐ ఉద్యమాన్ని ముందుకు నడిపిన గొప్ప వ్యక్తి కన్నన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి, కన్నన్న కుమారుడు బి.సాద్విత్ రెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, కట్లోజు పాండురంగా చారి, వెలుగు శ్రవణ్, కేదాసు రమేష్, ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్, మాలోతు రవీందర్, నక్క నాగార్జున, ముదుసు రాణి, కీసర ప్రవీణ్ రెడ్డి, హర్షవర్ధన్, తోట రమేష్, ధారావత్ నరేష్, వికాస్, తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన విధులు ద్వారానే అద్భుత ఫలితాలు

## ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహణ లో పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయం.

## జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్

మెట్టుపల్లి(గౌతమ్ న్యూస్ ): జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఇన్సిడెంట్ ఫ్రీ గా లోక్ సభ ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క కృషి అభినందనీయమని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ రోజు స్థానిక విరుపాక్షి గార్డెన్ జిల్లా పోలీసుల




ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.




సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధుల నిర్వహణలో అధికారులు, సిబ్బంది శ్రమించిన తీరు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన రోజు నుండి పోలింగ్ ముగిసే వరకు అధికారుల, సిబ్బంది క్రమశిక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించడం వల్లే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది అన్నారు. అవసరమైన ప్రదేశాల్లో చెక్ పోస్టు ఏర్పాటు చేసే తనిఖీ లు చేయడం ద్వారా అన్ని రకాల అక్రమ తరలింపులు అడ్డుకోవడం సాధ్యమైందని అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో విధుల ను మరింత సమర్థవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహణ లో కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేశారు . ఈ యొక్క కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్ , భీమ్ రావు ,డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు, మరియు DCRB, SB ,CCS, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, నాగేశ్వర రావు, లక్ష్మీనారాయణ , రఫీక్ ఖాన్, మరియు సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి,రవి,సురేష్ ,నవీన్,ఆర్ఐ లు జనీ మియ, రామక్రిష్ణ, వేణు మరియు ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అధికారుల సహకారంతో

## విద్యుత్ సమస్యలను శివంపేటలో పరిష్కరిస్తాను.!!

### మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి, నవీన్ గుప్తా.!!





నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** శివంపేట మండల కేంద్రంలో వీచిన భారీగాలుల, వర్షానికి స్తంభాలు, చెట్ల కొమ్మలు, విరిగి ఇసారపు శోభన్ గౌడ్ ఇల్లు పై పడి ధ్వంసం అయ్యాయి. అక్కడ పునరుద్ధరణ పనులను పరిశీలించారుమండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా. ఈ సందర్భంగా పులిమామిడినవీన్ గుప్త మాట్లాడుతూ అధికారుల సహాయ సహకారంతో శివంపేటలో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలోవారాల గణేష్, బిజిలిపురం సత్తయ్య, రాములు, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, చుక్క కృష్ణ, సానే ఆనంద్, కాముని నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా నకిలీ విత్తనాలు నిద్రలో యంత్రాంగం...

నల్లబెల్లి**(గౌతమ్ న్యూస్ ):** నల్లబెల్లి మండలంలో నకిలీ విత్తనాల వ్యాపారం జోరుగా సాగుతుంది విత్తనాలు ఎరువుల సీజన్ కావడంతో వ్యాపారులు మాయాజాలానికి తెరతీశారు రైతులను మోసం చేసేందుకు తెగబడుతున్నారు. వీరి వ్యాపారానికి మారుమూల గ్రామాలను ఎంచుకుంటున్నారు అమాయకులైన రైతులను



గుర్తించి సులువుగా తమ బుట్టలో వేసుకుంటున్నారు నకిలీ విత్తనాలు అంటగడుతూ మోసం చేస్తున్నారు. మండలంలో ఈ రకమైన దందా ముమ్మరంగా సాగుతున్నట్లు తెలుస్తుంది. తమ షాపుల్లోకి వచ్చిన రైతులకు మాయమాటలు చెప్పి నకిలీ సరుకులు అంటగాడుతున్నట్లు తెలుస్తుంది ఇప్పటికే వందల మందికి డూప్లికేట్ విత్తనాలు విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి నకిలీ వ్యాపారానికి దుకాణదారులు గ్రామాలపైనే ప్రత్యేక ఫోకస్ చేసినట్లు తెలుస్తుంది ఇందుకు ఏజెంట్లను కూడా నియమించుకునట్లు తెలుస్తుంది . వీరు గ్రామాల్లో రైతులను మచ్చిక చేసుకుని అధిక దిగుబడులు వస్తాయని రేటు కూడా తక్కువయినని నమ్మబల్కుతూ మోసం చేస్తున్నట్టు తెలుస్తుంది గతంలో నకిలీ పురుగుల మందుల విక్రయాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి బయోమందుల పేరిట రైతులను మోసం చేసినట్టు అప్పట్లో కలకలం రేపింది మ్యానుఫ్యాక్చరింగ్ డేటు ఎక్స్పైరీ డేటు బ్యాచ్ నెంబర్ కూడా లేని మందులు విక్రయించినట్లు మండలంలో చర్చనీయాంశమైంది పలువురు రైతులు ఆందోళనలను చేపట్టిన సందర్భాలు సైతం ఉన్నాయి తాజాగా నకిలీ విత్తనాలకు నల్లబెల్లి అడ్డాగా మారింది ఇదే మూసుకులో బ్లాక్ మార్కెటింగ్ కూడా వ్యాపారులు తెరతీసినట్లు తెలుస్తోంది ఇంత జరుగుతున్న రైతులను నిట్టనిలువునా మోసం చేస్తున్న వ్యవసాయ శాఖ విజిలెన్స్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు గతంలో పురుగుల మందుల దందాపై కూడా అధికారులు నోరు మెదపలేదు అడపాదడపా తనిఖీలు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు రాష్ట్రవ్యాప్తంగా నకిలీ విత్తనాల బాగోతంపై సీరియస్గా వ్యవహరించాలని ప్రభుత్వం ఆదేశించిన మండల అధికారులు మాత్రం ఇప్పటికీ చోద్యమే చూస్తున్నారు వ్యాపారులతో కుమ్మకు కావడం వల్లే నకిలీ దందాపై అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి వ్యాపారుల నుంచి నెలవారి మామూలు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి..

# పేదలకు నిత్యవసర వస్తువులు పంపిణి చేసిన ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత భూక్యా బాలు నాయక్.....!!





మహబూబాబాద్ బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లాలోని గ్లోబల్ పీస్ ఫౌండేషన్ మరియు బాలు నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ సామాజిక వేత్త అందరివాడు, మహాత్మ గాంధి జాతీయ అవార్డు గ్రహీత, తెలంగాణ స్టేట్ సేవా రత్న అవార్డు గ్రహీత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత, మహాత్మ జ్యోతి రావు పూలే జాతీయ అవార్డు గ్రహీత, లైఫ్ టైమ్ గోల్డెన్ అచీవ్మెంట్ అవార్డు గ్రహీత, నేషనల్ యూనిటీ అవార్డు గ్రహీత, మదర్ థెరిసా మెమోరియల్ జాతీయ అవార్డు గ్రహీత, ప్రపంచ శాంతి అవార్డుల గ్రహీత భూక్యా బాలు నాయక్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని మహబూబాబాద్ లోని స్థానిక కురివి గేట్ ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద తలదాచుకోని జీవనం గడుపుతున్న నిరుపేదలకు అనాధలకు వితంతువులకు వృద్ధులకు వికలాంగులకు



బియ్యం, కూరగాయలు ,నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు ఇలాంటి వారికి సహాయం చేసినప్పుడే సమాజం మనుగడ సాధిస్తుందన్నారు ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు దాతలు ముందుకు వచ్చి ఇలాంటి నిరుపేదలను ఆదుకోవాలని కోరారు, వీరి కొరకు రాష్ట్ర ప్రభుత్వం నివాస గృహాలు కట్టించి వీరి పిల్లలకు ఉచిత విద్యను అందించాలన్నారు ఈ యొక్క కార్యక్రమంలో గుగులోత్ వేణు గోపాల్ నాయక్, భూక్యా సురేందర్ నాయక్, భూక్య సురేష్, సాయి, భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు లక్షల ఓట్ల మెజార్టీతో బలరాం నాయక్ గెలుపు కాయం

### ఇల్లెందు ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు రావూరి రామచంద్రయ్య

బయ్యారం**(గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధం పల్లి గ్రామం చెందిన



ఇల్లందు నియోజకవర్గం ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు రావూరి రామచంద్రయ్య మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల కౌంటింగ్ లో మన పార్లమెంటు అభ్యర్థి.పోరికే బలరాం నాయక్. మూడు లక్షల ఓట్ల మెజార్టీతో భారీ మెజార్టీతో గెలుస్తారని గతంలో కేంద్ర మంత్రిగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల కోసం సేవలు చేసిన పేరు ప్రఖ్యాతలు ఉన్న.నాయకుడిగా గుర్తింపు పొందాడని ప్రజల మనసులో ముద్ర పడ్డ నాయకునిగా అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తూ ప్రతి ఒక్క నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ ప్రజల సేవలో ఉ%శీ%టు నియోజకవర్గ అభివృద్ధి పరుస్తూ ప్రజలలో దూసుకుపోతూ ఏ వ్యక్తికి కష్టమొచ్చినా నా కుటుంబ సభ్యుడు అనుకుని సేవ చేసే వ్యక్తిని అటువంటి మన నాయకుడు రేపు ఫలితాల్లో భారీ మెజార్టీతో గెలవాలని భగవంతుని కోరుకుంటున్నాను చెప్పారు

# మెదక్ గడ్డపై గెలుపు ఎవరిదో నేడే తేలనున్న భవితవ్యం.!!

నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ జరిగి 21 రోజులు గడిచాయి. ప్రశాంతంగా ఉన్న రాజకీయ



వాతావరణం ఎగ్జిట్ పోల్స్ వెల్లడితో రాజకీయాలు హీటెక్కాయి. ఎక్కడ నలుగురు కలిసినా పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు ఎవరిది.ఎగ్జిట్ పోల్ వాస్తవం కానుందా.గతంలో ఆయా సంస్థల చేసిన సర్వేలు ఇంతవరకు నిజమయ్యాయి, అనే అంశాలపై చర్చిస్తున్నారు. ఈవీఎంలలో నిక్షిప్తమైన భవితవ్యం నేడు వెల్లడి కానున్న నేపథ్యంలో పార్టీల కీలక నేతలు అభ్యర్థులు వారి అనుచరులు కుటుంబ సభ్యుల్లో తీవ్ర టెన్షన్ మొదలైంది. మెజార్టీ సర్వే సంస్థలు ఏ పార్టీ విజయం సాధించే అవకాశం ఉందన్నది ప్రకటించినా, ఆ పార్టీల అభ్యర్థులు ధీమా కనిపించడం లేదు. ఫలితాలు వెల్లడైతే తప్ప ఏం జరుగుతుందో చెప్పడం కష్టమని ప్రధాన పార్టీల అభ్యర్థులు పేర్కొంటున్నారు. మంగళవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలుకానుంది.



మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలు కీలకంగా మారాయి. మెదక్ పార్లమెంట్ ఎన్నికల బరిలో ప్రధానంగా కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్ తమ తమ వ్యూహాలతో అగ్ర నాయకులను రప్పించి పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. ముగ్గురు మధ్య ప్రధాన పోటీ నెలకొంది. పార్టీలు సర్వశక్తులు ఒడ్డాయి. మెదక్ పార్లమెంటుపై పట్టు సాధించేందుకు అధికార కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ముందుకు సాగగా, ప్రధాని మోడీ పట్ల మంచి ఆదరణ ఉందని బిజెపి దాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని పకడ్బందీగా కార్యాచరణ ప్రణాళిక అమలు చేశారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారని, తమ పట్టు సడలలేదని చాటెందుకు ప్రయత్నించారు. ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ లోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరు శాసనసభ స్థానాలను బిఆర్ఎస్ గెలుచుకుంది. మెదక్ శాసనసభ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది. మెదక్ పార్లమెంట్ లోని ఏడు శాసనసభ స్థానాల్లో ఓటర్లు ఎవరు ఏ పార్టీని ఆదరించారన్నది ఆసక్తికరంగా మారింది.

శాసనసభ ఎన్నికలతో పోలిస్తే, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్ భిన్నంగా ఆలోచించారని ఫలితాలు దానినే ప్రతిబింబిస్తాయని అభిప్రాయపడుతున్నారు. మెదక్ లోక్ సభ స్థానంలో 44 మంది అభ్యర్థులు పోటీ చేశారు. ప్రధాన పార్టీలో అయినా కాంగ్రెస్, బిజెపి,



టిఆర్ఎస్ నుంచి ముగ్గురు పోటీ చేశారు. ఎన్నికల్లో మూడు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేశారు. అందులో ఓటు వేయాలనుకునే అభ్యర్థి గుర్తు ఎక్కడుందో తెలియకపోవడంతో ఆందోళన చెంది కొంతమంది వృద్ధులు, నిరక్షరాస్యులు పెద్దఎత్తున కన్ఫ్యూజ్ అయ్యారు. ఈ నేపథ్యంలో ఏ పార్టీకి లాభం జరగనుంది..నష్టపోయేది ఎవరు... అన్నది నేడు తేలనుంది.శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఆదరించిన వర్గం, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన ఎన్నికలు కావడంతో కొందరు గులాబీ పార్టీ వైపు మొగ్గు చూపలేదని తెలుస్తుంది.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే కోమిరెడ్డి రాములు బాపు గారి 75వ జయంతి వేడుక



మెట్ పల్లి**(గౌతమ్ న్యూస్ ):** టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు. ఆదేశాల మేరకు ఈరోజు మాజీ ఎమ్మెల్యే కోమిరెడ్డి రాములు బాపు గారి 75వ జయంతి సందర్భంగా వారి నివాసం లో వారి చిత్ర పటానికి పూలమాల వేసి అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను గనముగా



నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మెట్ పల్లి పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూతుబ్ పాషా, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ,,NSUI కోరుట్ల అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,ముద్దం ప్రశాంత్,యండి మాజీద్,సమీర్ సర్కార్, శ్రీకాంత్, అరుణ్, చిరంజీవి,తేజ, మను,ఈశ్వర్,సల్మాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# స్వర్గీయ కొమిరెడ్డి రాములు జయంతిని ఘనంగా నిర్వహించిన పార్టీ నాయకులు



మెట్టుపలి**(గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొమిరెడ్డి రాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. మెట్పల్లి పట్టణంలోని ఆయన నివాసంలో సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య పట్టణ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జువ్వాడి కృష్ణారావు ముందుగా ఆయన చిత్రపటానికి పూలు జల్లి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్ మాట్లాడారు. నాయకులు ఎందరున్నా, అందులో కొందరు మాత్రమే ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని, కొమిరెడ్డి రాములు ఆ కోవకు చెందిన వారేనని అన్నారు. సాధారణ రైతు కుటుంబంలో పుట్టి పెరిగిన కొమిరెడ్డి రాములు పుట్టిన గడ్డకు వన్నె తేవడమే కాకుండా ఈ ప్రాంతంలో బలమైన శక్తిగా ఎదిగి, బడుగు బలహీనవర్గాల ఆత్మగౌరవాన్ని నలు దిశల చాటారని కొనియాడారు. ఈరోజు పలు పార్టీలలో నాయకులుగా గుర్తింపు పొందిన వారంతా కొమిరెడ్డి రాములు దగ్గర



తర్ఫీదు పొందిన వారేనని, పార్టీలకతీతంగా ఆయన సేవలను కొనియాడుతూ.. నేడు ఆయనను స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం స్థానిక సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఆయన నివాసం వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, గోరమంతుల ప్రవీణ్, పట్టణ వార్డు కౌన్సిలర్ యామ రాజయ్య, పార్టీ సీనియర్ నాయకులు సంగు గంగాధర్, ఎండి రైసోద్దిన్, న్యాయవాది సురభి అశోక్, కంబ సురేష్, జెట్టి లక్ష్మణ్, ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ బర్ల వంశీ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్, టీపీసీసీ ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి పల్లికొండ ప్రవీణ్, నాయకులు కాజా అజీమ్, బత్తుల ప్రసాద్, గోనె ప్రసాద్, తాంద్ర నర్సయ్య, అంబటి హనుమన్లు రెడ్డి, బండ్ల కృష్ణమూర్తి, తోట లక్ష్మయ్య, కోటగిరి సిద్ధార్థ, పొట్ట గోపి, హనుమాన్లు, చిలువేరి శ్రీను, పరంధాం, అఖిల్, షేర్ రాజు ద్వారకనాథ్, షేర్ భరత్, నాగరాజు, కంతి హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# స్వతహాగా ఏర్పాటు చేసిన మహబూబాబాద్ జిల్లా కబడ్డీ కమిటీ చెల్లదు...!!

### మద్ది వెంకట్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు...



మహబూబాబాద్ బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మద్ది వెంకట్ రెడ్డి. వారు మాట్లాడుతూ జూన్ 03 తేదీన శ్రీ పేరాల కట్టయ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసుకున్న మహబూబాబాద్ జిల్లా కబట్టి అసోసియేషన్ కమిటీని కొందరు ఎన్నుకున్నట్లు ప్రకటన చేశారు. కానీ ఆ కమిటీకి రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ తో కానీ, జిల్లా కబడ్డీ అసోసియేషన్ తో కానీ, ఎటువంటి అనుమతి లేకుండా కమిటీ చేసుకున్నారు. కాబట్టి ఆ కమిటీకి రాష్ట్ర మరియు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కి ఎటువంటి సంబంధం లేదు. కావున క్రీడాకారులు దీనిని గమనించగలరు. అట్టి కమిటీని మేము ఖండిస్తున్నాము .ఇట్టి కమిటీ ఎన్నిక రాష్ట్ర అధ్యక్షులు , కార్యదర్శి ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు గా తప్పుడు సమాచారం తో క్రీడాకారులను తప్పుదోవ పట్టించారు. కావున దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము.

# వైకాపా హింసకు పాల్పడొచ్చు.. కూటమి ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి



మంగళగిరి: కౌంటింగ్ కేంద్రాల్లో తెదేపా, జనసేన, భాజపా కౌంటింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని తెదేపా అధినేత చంద్రబాబు సూచించారు. జూన్ 4న ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో కూటమి కౌంటింగ్ ఏజెంట్లతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్ల విషయంలో వైకాపాకు సుప్రీంకోర్టులోనూ మొట్టికాయలు పడ్డాయని, ఓటమి తట్టుకోలేక ఆ పార్టీ నేతలు హింసకు పాల్పడే ప్రమాదం ఉందని చెప్పారు. కూటమి ఏజెంట్లు సంయమనం కోల్పోవద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏజెంట్లు ఎలా వ్యవహరించాలో ఇప్పటికే శిక్షణ ఇచ్చామని, ప్రతి ఓటూ కీలకమేనన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. "ఏజెంట్లు నిర్దేశిత సమయానికి కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలి. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు.. ఆ తర్వాత ఈవీఎం ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అన్ని రౌండ్లు పూర్తయ్యే వరకు ఎవరూ బయటకు రావొద్దు. కంట్రోల్ యూనిట్ నంబర్ ప్రకారం సీల్‌ను సరిచూసుకోవాలి. ప్రతి ఒక్కరూ 17-సీ ఫాం దగ్గర పెట్టుకొని పోలైన ఓట్లను, కౌంటింగ్‌లో వచ్చిన ఓట్లను సరిచూసుకోవాలి. అన్ని రౌండ్లు పూర్తయ్యాక ఓట్లలో తేడాలు ఉంటే వీవీప్యాట్‌లు లెక్కిస్తారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కౌంటింగ్‌కు వెళ్లిన ఏజెంట్లు.. ఏ మాత్రం అనుమానం ఉన్నా ఆర్వోకు ఫిర్యాదు చేయొచ్చు. ఈ ఫిర్యాదుకు సంబంధించి ఎకనాలెడ్జ్‌మెంట్ తప్పకుండా తీసుకోవాలి. మనకున్న అభ్యంతరాలపై నిబంధనలు పాటిస్తూనే అధికారులకు ఫిర్యాదు చేయాలి. అనారోగ్య కారణాలతో ఏజెంట్ ఎవరైనా రాలేకపోతే నిబంధనల ప్రకారం కౌంటింగ్‌కు ముందే మరొకరిని నియమించుకునే వెసులుబాటు ఉంది. నిబంధనలు అమలయ్యేలా చూడటంలో ఎవరూ రాజీ పడొద్దు"అని ఏజెంట్లకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# ఫలితాలకు ముందే మరో అరుదైన రికార్డ్..!



ఆంధ్రప్రదేశ్లో రేపటి రోజున ఎన్నికల ఫలితాలు విడుదల కాబోతున్నాయి.. దీంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు చాలా ఎక్సైటింగ్ గా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూడా ఆంధ్రప్రదేశ్లోని ప్రజలను నేతలను సైతం ఆందోళన అయ్యేలా చేస్తున్నాయి. అయితే ఇప్పుడు తాజాగా ఫలితాల ముందే సీఎం జగన్ మరొక రికార్డును సైతం సృష్టించారు.. నవ్యాంధ్రప్రదేశ్ సీఎంగా చంద్రబాబు అక్షరాల 1815 రోజులు మాత్రమే పని చేశారు. 2019 మే 30 వ తేదీన సీఎం గా ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల సీఎం జగన్ ఐదేళ్లు తన పాలనను పూర్తి చేసుకున్నారు. రేపటి రోజున వైసీపీ పార్టీ గెలిస్తే ఖచ్చితంగా మళ్ళీ జగన్ సీఎం అవుతారు..లేకపోతే తదుపరి సీఎం జూన్ 11వ తేదీన ప్రమాణ స్వీకారం చేసే వరకు జగన్ సీఎం గా ఉంటారు.. అయితే సీఎం జగన్జూన్ 11న ప్రమాణ స్వీకారం చేస్తే..1835 రోజులు పాటు నవ్యాంధ్రప్రదేశ్ కు సీఎం గా పని చేసిన వ్యక్తిగా జగన్ మరో అరుదైన రికార్డును అందుకుంటారు. ప్రస్తుతం ఈ విషయానికి సంబంధించి పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు సైతం వైరల్ గా చేస్తున్నారు. కచ్చితంగా వైసీపీ పార్టీ వస్తుందని ధీమా అధినేతలలో కార్యకర్తలలో కనిపిస్తోంది. ముఖ్యంగా ఇప్పటికే ఎన్నో సర్వేలు సైతం వైసీపీ పార్టీ అధికారంలోకి వస్తుందంటూ తెలియజేశాయి ముఖ్యంగా ఆరా మస్తాన్ కూడా ఈ విషయాన్ని తెలియజేయడంతో చాలా ధీమాతో ఉన్నారు. అయితే కూటమి కూడా అంతే ధీమాని వ్యక్తం చేస్తున్నది. ముఖ్యంగా టిడిపి జనసేన బిజెపి పార్టీలు కలవడంతో కచ్చితంగా ఓటింగ్ ప్రక్రియ తమకే ఎక్కువగా జరిగి ఉంటుందని ప్రెడిక్షన్ ని కూడా తెలియజేస్తున్నారు. మరి రేపటి రోజున ఏం జరుగుతుందో చూడాలి ఎవరు ప్రజలు సీఎంగా ఎంచుకుంటారో మరి. ఎన్నికలలో పవన్ కళ్యాణ్ ప్రభావం ఏవిధంగా ఉంటుందో చూడాలి.

# పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయ్యాకే ఈవీఎం కౌంటింగ్



నేడు ఉదయం తెలంగాణ వ్యాప్తంగా ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది . ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు .కౌంటింగ్ దగ్గర అలర్టుగా ఉండాలని పార్టీ లీడర్లకు రేవంత్ రెడ్డి ఆదేశాలిచ్చారు. ఈరోజు పార్టీకి సంబంధించిన కీలక నాయకులతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ సమయంలో అభ్యర్థులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉంటూ మానిటరింగ్ చేయాలన్నారు. పోటా పోటీగాఉన్న నియోజకవర్గాల్లో నిర్లక్ష్యం వద్దన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయ్యాకే ఈవీఎం కౌంటింగ్ జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చిత్తశుద్ధి, నిబద్ధత ఉన్నవారిని మాత్రమే ఏజెంట్ గా పంపాలని ఆయన సూచించారు.సీనియర్ నాయకులను కూడా కౌంటింగ్ సెంటర్లకు తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతీ ఏజెంట్ దగ్గర 17సీ లిస్ట్ ఉండాలని,17 సీ లిస్ట్ ఓట్లకు తేడా వస్తే అక్కడే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఆ స్థానాల్లో నిర్లక్ష్యం వహించవద్దు..



నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థులు, ఇన్చార్జ్ మంత్రులు, ఏఐసీసీ సెక్రెటరీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూమ్ మీటింగ్ నిర్వహించారు. జూమ్ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఏఐసీసీ సెక్రటరీలు, ఎంపీ అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రేపు లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో వారికి పలు సూచనలు చేశారు. పోటాపోటీ ఉన్న నియోజకవర్గాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం ఉండవద్దన్నారు. కౌంటింగ్ సమయంలో అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు తర్వాతే ఈవీఎంల లెక్కింపు అవుతుందని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చిత్తశుద్ధి, నిబద్ధత ఉన్న వారిని మాత్రమే ఏజెంట్లుగా పంపించాలని సీనియర్ నాయకులను కూడా కౌంటింగ్ సెంటర్లకు తీసుకువెళ్లేలా చూడాలన్నారు. కౌంటింగ్ సమయంలో ప్రతి రౌండ్‌లోనూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరి దగ్గర 17సీ లిస్ట్ ఉండేలా చూసుకోవాలన్నారు. ఈవీఎం ఓట్లకు, 17సీ లిస్ట్ ఓట్లకు తేడా వస్తే వెంటనే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. అభ్యర్థులందరికీ వీటన్నింటిపై అవగాహన ఉండాలన్నారు.


## దేశ ఓటర్లు 2024లో చరిత్రను లిఖించారు

### - సీఈసీ రాజీవ్‌కుమార్




దేశ వ్యాప్తంగా ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఇక జూన్ 4వ తేదీన ఆంధ్రప్రదేశ్, ఒడిశా అసెంబ్లీ ఎన్నికలతో పాటు.. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల ఫలితాలను విడుదల చేయనున్నారు ఎన్నికల సంఘం అధికారులు. ఈ మేరకు ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలు విషయాలను వెల్లడించారు. కేంద్ర ఎన్నికల సంఘం చరిత్రలోనే ఈ సారి ఎన్నికల్లో అరుదైన ఘట్టం చోటుచేసుకుందని చెప్పారు. ఓటర్లకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు ఎన్నికల కమిషన్ సభ్యులు. దేశంలో జరిగిన ఎన్నికల్లో ఓటు వేసిన సీనియర్ సిటిజన్లు, మహిళలకు తాము సెల్యూట్ చేస్తున్నామని అన్నారు. ఈ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో మొత్తం 642 మిలియన్ల ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నారని రాజీవ్ కుమార్ వెల్లడించారు. ఏడు దశల్లో పోలింగ్ విజయవంతంగా జరిగిందని చెప్పారు. రికార్డు స్థాయిలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. 31 కోట్ల మంది మహిళలు ఓటు వేశారని రాజీవ్ కుమార్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలు చారిత్రాత్మక ఎన్నికలు అని..రికార్డు స్థాయిలో 64.2 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని రాజీవ్ కుమార్ చెప్పారు. ఏకగా ఇంత మంది ఓటు వేయడం ప్రపంచ రికార్డు సృష్టించిందని చెప్పారు. ఓటు వేసిన వారి సంఖ్య జీ7 దేశాల్లో 1.5 రెట్లు అధికమని, ఈయూఈలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ అని రాజీవ్ కుమార్ చెప్పారు. గత సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే ఈసారి రీపోలింగ్ తక్కువగా జరిగిందని చెప్పారు. 2024లో కేవలం 39 చోట్ల మాత్రమే రీపోలింగ్ జరిగిందన్నారు. ఎన్నికల సిబ్బంది నిబద్ధతతో పనిచేశారని ఆయన అన్నారు. 2019 ఏకంగా 540 చోట్ల రీపోలింగ్ జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. మరోవైపు దేశ వ్యాప్తంగా కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశామనీ.. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు.

## ఈడీ తాజా చార్జ్ షీట్ లో కీలక అంశాలు



ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ తాజా చార్జ్ షీట్ లో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. లిక్కర్ కేసులో కవిత పై అభియోగాలు నమోదు చేసింది ఈడీ. మే 10న కవిత పై చార్జ్ షీట్ దాఖలు చేసిన ఈడీ.. 8364 పేజీలతో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. సాక్షులను ప్రభావితం చేయడంలో కవిత పాత్ర ఉందని, బుచ్చిబాబు కవిత పాత్ర పై వాంగ్మూలమిచ్చారు ఆ తర్వాత కవితకు వ్యతిరేకంగా ఇచ్చిన వాంగ్మూలాన్ని వెనక్కు తీసుకోవాలని కవిత బుచ్చిబాబుపై ఒత్తిడి చేసిందని ఈడీ పేర్కొంది. అరుణ్ రామ్ చంద్ర పిళ్లయి ఇచ్చిన స్టేట్మెంట్లను కవిత ఒత్తిడి మేరకే వెనక్కి తీసుకునేందుకు రిట్రాక్ట్ పిటిషన్ వేశారని ఈడీ తెలిపింది. అయితే.. తాజా చార్జి షీట్ ను పరిగణనలోకి తీసుకుంది స్పెషల్ కోర్ట్.. లిక్కర్ స్కాం లో 1100 కోట్ల నేరం జరిగిందని చార్జ్ షీట్ లో పేర్కొన్న ఈడీ.. 192 కోట్ల లాభాలను ఇండో స్పిరిట్స్ పొందిందని, 100 కోట్ల ముడుపులు ఆమ్ ఆద్మీ పార్టీకి ఇచ్చారని తెలిపింది. కవిత డిజిటల్ ఆధారాలు ధ్వంసం చేసిందని, 292 కోట్ల నేరం లో కవిత పాత్ర ఉందని ఈడీ వెల్లడించింది. లిక్కర్ కేసులో ఇప్పటివరకు 18 మందిని అరెస్ట్ చేసిన ఈడీ.. ఇప్పటివరకు లిక్కర్ కేసు విచారణలో 49 మందిని ఇంటరాగేషన్ చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పనకు ముందు వెనక పలుసార్లు విజయనగరతో కవిత సమావేశం అయ్యారని, సౌత్ గ్రూపు వచ్చిన 100 కోట్ల రూపాయల ముడుపులను గోవా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఖర్చు చేసిందని ఈడీ తెలిపింది. ఇండో స్వీట్స్ కంపెనీలో సౌత్ గ్రూప్ 65% వాటా అని, కవిత పాత్ర పై ఇప్పటికే అరెస్టు అయిన నిందితుల వాంగ్మూలాలను చార్జ్ షీట్లో ఈడీ వెల్లడించింది. ఢిల్లీ లిక్కర్ వ్యాపారం సంబంధించి ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మనీశ్ సిసోడియా లతో కవిత సంభాషణలు జరిపిందని, లిక్కర్ వ్యాపారంలో విజయ్ నాయర్ సౌత్ గ్రూప్ కు కోఆర్డినేటర్ గా వ్యవహరించాడని, ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత ఆధారాలను ధ్వంసం చేసింది అంటూ ప్రత్యేకంగా పేర్కొంది ఈడీ. విచారణ సందర్భంగా కవిత తప్పుడు సమాచారం ఇచ్చారని, 9 ఫోన్ లను ఈడీకి కవిత ఇచ్చారు ఈ క్రమంలో పొలిటికల్ షో చేసిందని ఈడీ తెలిపింది. ఈడి చార్జిషీట్ లో కవిత స్టేట్మెంట్ : 'లిక్కర్ పాలసీ రూపకల్పనలో నా తరపున పాల్గొనాలని బుచ్చిబాబు కి నేను ఎలాంటి అథరైజేషన్ ఇవ్వలేదు. ఇండో స్పిరిట్ లో ప్రత్యక్షంగా, పరోక్షంగా నాకు ఎలాంటి వాటా లేదు. ఢిల్లీ లిక్కర్ వ్యాపారం గురించి నేను ఎవరితో మాట్లాడలేదు. బుచ్చిబాబు, రాఘవ ల మధ్య జరిగిన సంభాషణలు చూపిస్తే నాకు గుర్తులేదు, వాళ్ళ నెంబర్లు కూడా తెల్వదు. లిక్కర్ పాలసీ రూపకల్పన, లిక్కర్ వ్యాపారం నాకు సంబంధం లేదు, నా తరపున ఎవరు ఆప్ సంప్రదించలేదు, లంచాలు ఇవ్వలేదు. అరుణ్ పిళ్ళై నా ఫామిలీ ఫ్రెండ్, వికేండ్లలో తరచు కలుస్తుంటాం, బతుకమ్మ లాంటి కలిసి నిర్వహించాం. అరుణ్ పిళ్ళై ఇచ్చిన స్టేట్మెంట్ లను కవిత నిరాకరించింది. అరుణ్ పిళ్ళై సమీర్ మహేంద్రును హైదరాబాద్ లో కవిత కు పరిచయం చేశాడు. కవిత సమీర్ మహేంద్రు తో మాట్లాడిన విషయం గుర్తు లేదన్న కవిత. ఇండో స్పిరిట్ లో అరుణ్ పిళ్ళై నా తరపున కార్యకలాపాలు నిర్వహించలేదు. ఇండియా హెడ్ న్యూస్ ఛానల్ లో అభిషేక్ కు వాటాలు ఉన్న సంగతి నాకు తెలియదు. ఇండియా హెడ్ ఛానల్ లో పెట్టుబడులు పెట్టాలని గౌతమ్ ముత్త నన్ను కోరినా ఇంట్రెస్ట్ లేదని చెప్పాను. మాగుంట శ్రీనివాస్ రెడ్డి అనేక సందర్భాలలో కలిశాను, కానీమాగుంట రఘువరెడ్డిని ఒక్కసారి మాత్రమే కలిశాను.'

# జయశంకర్ లాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారు



తెలంగాణభవన్: తెలంగాణ రాష్ట్ర సాధన అసాధ్యమన్నారు. కొందరు చిల్లర రాజకీయాల కోసం తెలంగాణ ఉద్యమాన్ని వాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీ సీఎం కేసీఆర్. బీఆర్ఎస్ ఖతమైంది అంటూ కొందరు మాట్లాడుతున్నారు. ఖచ్చితంగా మేము మళ్లీ అధికారంలోకి వస్తాం అంటూ వ్యాఖ్యలు చేశారు. కాగా, తెలంగాణభవన్‌లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికీ దశాబ్ది ఉత్సవ వేడుకల శుభాకాంక్షలు. మనకు మనమే కాదు, ప్రతీ ఒక్కరికీ శుభాకాంక్షలు చెప్పుకోవాలి. కొన్ని క్షణాల గొప్పగా ఉంటాయి, కొన్ని క్షణాలు బాధగా ఉంటాయి. ఊహించుకుంటే ఇప్పుడు కూడా దుఃఖం వచ్చేలా ఉంది. అన్ని పదవుల్లో నేను అనేక రోజులు చేశాను. 1969 ఉద్యమం ఉవ్వెత్తున లేచింది. మంచైనా చెడైనా మీతోనే ఉంటాము అని పనిచేసింది టీఎన్జీవో సంఘం. మన భాష మాట్లాడుతుంటే నవ్వుతారో ఏమో అనుకునే స్థాయి ఉండేది ఆనాడు. వలసలు పోతుంటే కనీసం ఆపలేదు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు. స్ట్రీట్ ఫైట్ కాదు స్టేట్ ఫైట్ అయితేనే చేస్తా అని ఉద్యమంలోకి వచ్చాను. ప్రొఫెసర్ జయశంకర్ ఆజన్మ తెలంగాణవాది. జయశంకర్ వంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. మళ్ళీ ఉద్యమం నేను మొదలు పెట్టాను. చావనైనా చావాలి లేదంటే చంపాలి అని నేను ముందున్నాను. పాతాళంలో ఉన్న తెలంగాణపైకి తీసుకొచ్చాం. పాటతో మొత్తం తెలంగాణ చరిత్ర తెలిసేది. చరణంలోనే మొత్తం తెలువాలే. అందుకే తెలంగాణ పాటతో పుట్టింది. 25ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం ఈ గులాబీ జెండాది. బీఆర్ఎస్ ఖతం అయితది అంటున్నాడు. ఖతం అయితదా?. మళ్ళీ నేను బస్సెక్కితే చూసారు కదా నా వెంట వచ్చారు మొత్తం. వందకు వంద శాతం మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది. మొన్న నాదగ్గరికి ఒకరు వచ్చి చెప్పాడు ఇప్పటికీ ఇప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్‌కు 105 స్థానాలు వస్తాయని చెప్పారు. రైతు బంధు అనేది ఊరికనే ఇవ్వలేదు. స్థిరీకరణ కోసం ఇచ్చాం. చేప పిల్లలు, గొర్రెలు ఇస్తుంటే కూడా అవమానించారు. ఎన్ని చేసినా కొంత విష గాలి వస్తుంది. ఆ గాలికి జనం కొంత అటు వైపు మొగ్గు చూపారు. గులాబీ జెండా పుట్టిందే తెలంగాణ రక్షణ కోసం. ప్రజలు ఏ పాత్ర ఇస్తే ఆ పాత్రలో పని చేయాలి. ఈరోజు ప్రభుత్వం చేస్తున్న పనులు, వెర్రిమొర్రి వేషాలు అన్ని కనిపిస్తున్నాయి. కరెంట్ విషయంలో ప్రభుత్వం తీరు బాధాకరం. కరెంట్ లేక జనం చనిపోతున్నారు. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి. ఎక్కువ రోజులు ఉండవు. కాంగ్రెస్ ప్రభుత్వం స్టెప్ డౌన్ అవుతుంది. గత పదేళ్లల్లో రైతులకు విత్తనాలను సక్రమంగా ఇచ్చాం. మళ్ళీ పాత రోజులు తీసుకొచ్చి లైన్లో నిల్చోవాలన్సిన పరిస్థితి వచ్చింది. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ స్థానం గెలిచాం. వరంగల్‌లో హీరో రాకేష్ రెడ్డి కూడా గెలుస్తున్నాడు. పార్లమెంట్‌లో ఎన్నైనా రావొచ్చు. ఎక్కువ సీట్లు వస్తే పొంగి పోయేది లేదు. తక్కువ వస్తే కుంగి పోయేది లేదు. ఎన్నికల కోడ్ ఉంది కాబట్టి పార్టీ ప్లీనరీ సమావేశం చేసుకోలేదు. పార్టీ వార్షికోత్సవాన్ని రెండు రోజులపాటు ఘనంగా అద్భుతంగా చేసుకుందాం' అని కామెంట్స్ చేశారు.

# నిప్పుతో చెలగాటమాడుతున్న పశ్చిమ దేశాలు!




దక్షిణ చైనా సముద్రం, తైవాన్ ప్రాంతంలో ఉద్రిక్తతలు తామిచ్చిన ఆయుధాలతో రష్యాపై దాడులకు దిగాలని పశ్చిమదేశాలు ఉక్రెయిన్‌ను ఉసిగొల్పుతున్న తీరు అంతర్జాతీయ కోర్టు, ఐక్యరాజ్యసమితి, ప్రపంచ దేశాలు ఎన్ని ఖండనలు చేసినా గాజా ప్రాంతంలో కొనసాగుతున్న ఇజ్రాయిల్ ఊచకోత. ఇలా వర్తమాన ప్రపంచ పరిణామాల అన్నింటి వెనుక సామ్రాజ్యవాద దేశాలు, వాటి ఆశ్రిత రాజ్యాలు ప్రత్యేకించి అమెరికా హస్తం స్పష్టంగా కనిపిస్తోంది. తైవాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తున్న లాక్‌హీడ్ మార్టిన్, రేతియాన్, జనరల్ డైనమిక్స్ వంటి పన్నెండు అమెరికా కంపెనీలు, వాటిలో పని చేస్తున్న పది మంది సీనియర్ అధికారుల మీద బుధవారం నాడు చైనా ఆంక్షలు విధించింది. అంతకు ముందు రష్యాతో లావాదేవీలు జరుపుతున్న పన్నెండుకు పైగా చైనా కంపెనీలపై అమెరికా విధించిన ఆంక్షలకు ఇది చెంపదెబ్బ అని కూడా చెబుతున్నారు. తైవాన్ తమ అంతర్భాగమని, దానికి నిరంతరం ఆయుధాలు అందచేయటాన్ని తాము సహించేది లేదని పదే పదే చేస్తున్న ప్రకటనలను తమ ప్రభుత్వ దన్ను చూసుకొని అమెరికా ఆయుధ కంపెనీలు ఖాతరు చేయటం లేదు. ఒక వైపు ఒకే చైనా అంటూ కబుర్లు చెబుతూనే బలవంతంగా కూడదంటూ మరోవైపు తైవాన్‌లో అధికారంలో ఉన్న విలీన వ్యతిరేక శక్తులకు పశ్చిమదేశాలు మద్దతు ఇవ్వటమేగాక ఆధునిక ఆయుధాలను అందిస్తూ తిరుగుబాటును రెచ్చగొడుతున్నాయి. ప్రపంచ దేశాల ఆగ్రహం, స్వదేశంలో విద్యార్థుల వ్యతిరేకతను గమనించిన బైడెన్ సర్కార్ ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసినట్లు ప్రకటించినప్పటికీ అవసరమైన ఆయుధాలను తరలిస్తున్నది. మరోవైపు గాజాలో జరుపుతున్న మారణకాండను సమర్థిస్తున్నది. ప్రపంచ కోర్టు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, తదితరుల అరెస్టును కోరగానే అమెరికా పార్లమెంటు సభ్యులు దాన్ని అనుమతిస్తే తదుపరి అరెస్టులు తమ నేతలవే ఉంటాయంటూ కోర్టు న్యాయమూర్తులను ప్రభావితం చేసేందుకు బెదిరించేందుకు పూనుకున్నారు. నిజానికి నెతన్యాహుతో పాటు అతనికి మద్దతు ఇస్తున్న దేశాల నేతల మీద విచారణ జరిపి వేలాది మంది ప్రాణాలు తీసినందుకు, గాజాను సర్వనాశనం చేసినందుకు శిక్షలు విధించాల్సిందే. గతేడాది అక్టోబరు ఏడు నుంచి జరుపుతున్న దాడులకు తోడ్పడేందుకు సముద్ర మార్గంలో పంపితే ఆలశ్యం కావచ్చు గనుక భారీ రవాణా విమానాల ద్వారా ఇజ్రాయిల్‌కు ఆయుధాలను తరలించటం గురించి పెంటగన్ ఆలోచించిన సంగతి తెలిసిందే. నిజానికి గాజాలో జనాన్ని పూర్తిగా చంపివేసేందుకు, ఆ ప్రాంతాన్ని నివాసరహితంగా మార్చేందుకు ఇజ్రాయిల్ దగ్గర ఆయుధాలు గుట్టలు పడి ఉన్నాయి. కొత్తగా ఇస్తామని అమెరికా చెప్పటం ఆ మారణకాండను వ్యతిరేకించే దేశాలను బెదిరించేందుకు తప్ప మరొకటి కాదు. 1960 దశకం నుంచి ఇప్పటి వరకు అమెరికా ఇచ్చిన ఆయుధాల విలువే 123 బిలియన్ డాలర్లని, ఇజ్రాయిల్ ఆయుధ దిగుమతుల్లో అమెరికా నుంచి 69 శాతం ఉన్నట్లు తేలింది. వాటన్నింటినీ గాజాలో హమాస్ సాయుధులను ఏరివేసే పేరుతో సామాన్య జనం మీద ప్రయోగిస్తున్నారు. 2023లో వివిధ దేశాలకు అమెరికా విక్రయించిన ఆయుధాల విలువ రికార్డు స్థాయిలో 238 బిలియన్ డాలర్లకు చేరింది. రెండవ స్థానంలో పదకొండు శాతం చొప్పున రష్యా, ఫ్రాన్సు రెండవ స్థానంలో ఉన్నాయి. ఉక్రెయిన్‌ను తొత్తు దేశంగా మార్చుకొని తమ గుమ్మం ముందు ఆయుధ కుంపటి పెట్టాలన్న నాటో కూటమి ఎత్తుగడలను గ్రహించిన రష్యా సైనిక చర్య జరుపుతున్నది. రెండు సంవత్సరాలు గడిచినా ఫలితం లేకపోవటంతో తాము అందచేసిన దీర్ఘ శ్రేణి క్షిపణులతో రష్యాపై దాడులకు దిగాలని తాజాగా ఫ్రాన్స్ నేత మక్రాన్, నాటో ప్రధాన కార్యదర్శి స్టోల్టెన్‌బర్గ్ బహిరంగంగా ప్రకటించి అక్కడి సంక్షోభాన్ని మరో మలుపు తిప్పేందుకు పూనుకున్నారు. ఎప్పటి నుంచో తమను అనుమతించాలని జెలెన్‌స్కీ కోరుతున్నాడు. తామిచ్చిన ఆయుధాలను ఎలా ప్రయోగించాలో అమెరికా, ఇతర దేశాల మిలిటరీ నిపుణులు ఉక్రెయిన్‌కు శిక్షణ ఇస్తున్నది బహిరంగ రహస్యమే. ఇది నిప్పుతో చెలగాటమని వ్లదిమిర్ పుతిన్ స్పందించాడు. పశ్చిమ దేశాలు ఇచ్చిన ఆయుధాలను ఉక్రెయిన్ మిలిటరీ ప్రయోగించినప్పటికీ నాటో దేశాలు తమ మీద జరిపిన ప్రత్యక్షదాడిగా పరిగణించి ప్రతి చర్యలు తీసుకుంటామని గతంలోనే ప్రకటించాడు. అదే జరిగితే ప్రపంచంలో అనూహ్య పరిణామాలు, పర్యవసానాలకు తెరలేస్తుంది.

# నేలపైన కాదు.. నేరుగా వేర్లకే 'తడి తగిలేలా'..

### భూగర్భ డ్రిప్‌తో 50% నీరు, 30% విద్యుత్తు ఆదా

### మామిడి, బత్తాయి తదితర పండ్ల, కూరగాయ తోటలకు రక్షణ



దీర్ఘకాలం మనుగడ సాగించే పండ్ల, పూల తోటల నుంచి కొద్ది నెలల్లో పంటకాలం ముగిసే సీజనల్ కూరగాయల సాగు వరకు నీటిని పొదుపుగా వాడుకోవటం అంటే వెంటనే అందరికీ గుర్తొచ్చేది చెట్ల దగ్గర మట్టిపై నీటిని చుక్కలు చుక్కలుగా వదిలే డ్రిప్ లైన్లు! అయితే, అధిక ఉష్ణోగ్రతలు, తీవ్ర వడగాడ్పుల కాలంలో బోర్లు ఎండిపోతూ ఉంటే.. పండ్ల, పూల తోటలను, కూరగాయ తోటలను రక్షించుకోవడానికి దీనికన్నా మెరుగైన మరో మార్గం ఉంది. అదే.. భూగర్భ డ్రిప్! నేల మీద నీరివ్వటం కాదు, భూమిలో వేర్లకే నేరుగా నీటి తేమ అందించటం! భూతాపం ఏటేటా పెరిగిపోతున్న దశలో నీటి సవాళ్లు మరింత తీవ్రమవుతున్నాయి. దీనికి తగినట్లు నీటిని మరింత సమర్థవంతంగా వాడుకోవాల్సిన అవసరం వస్తోంది. ఇంతకుముందెన్నడూ ఎరుగని రీతిలో అధిక ఉష్ణోగ్రతలు, వడగాడ్పులు పెచ్చుమీరుతుంటే.. ఉద్యాన తోటల సాగుకు నీటి లభ్యత తగ్గిపోతూ ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌కు చెందిన కె.ఎస్. గోపాల్ 'స్వర్' (సిస్టం ఆఫ్ వాటర్ ఫర్ అగ్రికల్చర్ రిజునవేషన్) పేరుతో వినూత్న డ్రిప్‌ను ఆవిష్కరించారు. సాధారణ డ్రిప్ భూమి పైనే నీటిని వదులుతూ ఉంటే.. ఈయన రూపొందించిన డ్రిప్ నేలపైన కాకుండా చెట్లు/మొక్కల వేర్ల దగ్గర భూగర్భంలో నీటి తేమను అతి పొదుపుగా వదులుతుంది. సాధారణ డ్రిప్‌తో పోల్చితే కూడా సగానికి సగం నీరు ఆదా కావటంతో పాటు.. అతి తక్కువ నీరు అందుబాటులో ఉండే కరువు కాలపు మండు వేసవిలోనూ పండ్ల తోటలను కంటికి రెప్పలా కాపాడుకోవటానికి, తద్వారా వ్యవసాయాన్ని పునరుజ్జీవింపజేసుకోవడానికి ఈ భూగర్భ డ్రిప్ 'స్వర్' రైతులకు చక్కగా ఉపయోగపడుతోందని గోపాల్ 'సాక్షి సాగుబడి'తో చెప్పారు. 2019 మొదలుకొని ఇప్పటికి 8 రాష్ట్రాల్లో స్వర్ భూగర్భ డ్రిప్‌ను అనేక పండ్ల, కూరగాయ తోటల్లో అనేక సంస్థలతో కలిసి ప్రయోగాత్మకంగా ఉపయోగించి చూస్తూ సత్ఫలితాలు పొందుతున్నామన్నారాయన.

### 'స్వర్' ఎలా పనిచేస్తుంది?

భూగర్భంలో చెట్లు/ మొక్కల వేర్లకే నీటి తేమను అందించటమే 'స్వర్' భూగర్భ డ్రిప్ ప్రత్యేకత. సాధారణ ఆన్‌లైన్ డ్రిప్ లేటరల్ పైపునకు ఉండే డ్రిప్పర్‌ను తొలగించి, 'స్వర్' భూగర్భ డ్రిప్ బాక్సులను అమర్చితే సరిపోతుంది. దీని నిర్మాణం ఎలా ఉంటుందంటే.. అరచేతి సైజులో ఉండే ఒక ప్లాస్టిక్ బాక్స్ ఉంటుంది. దానికి నిండా సన్నని బెజ్జాలుంటాయి. 5 ఎం.ఎం. మైక్రో ట్యూబ్‌తో ఒక చివర్న ఈ బాక్స్‌ను జోడించి.. మరో చివర భూమిపైన ఉండే డ్రిప్ లేటరల్ పైపులకు అమర్చాలి. ఆ తర్వాత బాక్స్‌ను చెట్టు/మొక్క దగ్గర మట్టిని తవ్వి భూమి లోపల వేర్ల దగ్గర్లో పెట్టి, మట్టి కప్పెయ్యాలి. ఆ విధంగా ఈ భూగర్భ డ్రిప్ భూమి లోపల వేరు వ్యవస్థకు నీటి తేమను అందుబాటులోకి తెస్తుంది. మట్టి లోపల వేరు వ్యవస్థ దగ్గర ఉండే ఈ బాక్స్‌లో క్వార్ట్జ్ స్టోన్ గ్రాన్యూల్స్ ఉంటాయి. అవి నిరంతరం నీటి తేమను మట్టి ద్వారా వేరు వ్యవస్థకు క్రమబద్ధంగా అందిస్తుంటాయి. బయటి నుంచి వేర్లు ఈ బాక్స్ లోపలికి అల్లుకొని దాని పనితీరును దెబ్బతీయకుండా ఉండేలా దీన్ని రూపొందించటం విశేషం.

### మామిడి, బత్తాయికి 4 డ్రిప్ బాక్సులు..

ఉద్యాన తోటల్లో చెట్ల వయసును, ఎత్తును బట్టి, మట్టి తీరును బట్టి ఒక్కో చెట్టుకు ఎన్ని డ్రిప్ బాక్సులను ఏర్పాటు చేసుకోవాలో, వేరు వ్యవస్థ వద్ద నేలలో ఎంత లోతులో ఏర్పాటు చేసుకోవాలో నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. చెట్టు మొదలు దగ్గర కాకుండా.. దాని కొమ్మలు విస్తరించిన చివరిలో పీచువేళ్లు అందుబాటులో ఉండే చోట్ల ఈ డ్రిప్ బాక్సులను ఏర్పాటు చేసుకోవటం ముఖ్యం. ఎమ్మెస్ స్వామినాథన్ ఫౌండేషన్, వైజాగ్ కృషి విజ్ఞాన కేంద్రం, అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ అయోవా, జిఐజడ్ వంటి సంస్థలతో కలిసి స్వర్ భూగర్భ డ్రిప్, లివింగ్ కంపోస్టుపై ప్రయోగాలు చేసి సత్ఫలితాలు సాధించామని గోపాల్ తెలిపారు. పెద్ద మామిడి చెట్టుకు 4 (12-16 అంగుళాల లోతులో) స్వర్ డ్రిప్ బాక్సులు, జామ చెట్టుకు 2 (12 అంగుళాల లోతులో), బత్తాయి చెట్టుకు 4 (12 అంగుళాల లోతులో), నిమ్మ చెట్టుకు 2 (6 అంగుళాల లోతులో), దానిమ్మ చెట్టుకు 2 (భగువ చెట్టుకు 4-5, గణేశ్ చెట్టుకు 6-7 అంగుళాల లోతులో), కొబ్బరి చెట్టుకు 4 (4-5 అంగుళాల లోతులో), మల్లె మొక్కకు 1 డ్రిప్ బాక్సు ఏర్పాటు చేసుకుంటే చాలని ప్రయోగాత్మక సాగులో తేలింది. రెండు చెరకు మొక్కలకు ఒకటి చొప్పున ఏర్పాటు చేసి ప్రయోగాత్మకంగా సాగు చేస్తున్నామని గోపాల్ తెలిపారు.

### 50% నీరు, 30% విద్యుత్తు ఆదా..

భూగర్భ డ్రిప్ బాక్సుల ద్వారా వేరు వ్యవస్థకు నీటిని అందించటం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. వర్షాకాలంలో తప్ప కలుపు సమస్య ఉండదు. కాబట్టి రైతుకు శ్రమ, ఖర్చు తగ్గుతాయి. సాధారణ డ్రిప్‌తో పోల్చితే 50% నీరు, 30-40% విత్యుత్తు ఆదా అవుతుంది. డ్రిప్ ద్వారా ఇచ్చే ద్రవరూప ఎరువులు కూడా 30% ఆదా అవుతాయి. సౌర విద్యుత్తు ద్వారా నడిచే 5 హెచ్‌పి మోటారుకు బదులు 1.5 హెచ్.పి. మోటారు సరిపోతుంది. 10% అదనంగా పంట దిగుబడి వస్తుంది. అంతేకాదు, త్వరగా పూత వస్తుందని గోపాల్ చెబుతున్నారు.

### అవార్డుల పంట..

సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ కన్‌సర్న్స్ (సిఇసి) తరపున 'స్వర్' భూగర్భ డ్రిప్ వ్యవస్థను ఆవిష్కరించిన కె.ఎస్.గోపాల్‌కు 2023 అవార్డుల పంట పండించింది. న్యూఢిల్లీలోని ఐఎఆర్ఐలో పూసా కృషి పురస్కారం (రూ. 5 లక్షలు), ఫిక్కి ఉత్తమ నీటి సాంకేతికత పురస్కారం, రూ. 50 లక్షల యాక్ట్ గ్రాంటు లభించాయి. కేంద్ర జలశాఖ, యుఎన్‌డిపి, తెరి ఉమ్మడిగా 2024 ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలో 'స్వర్' ప్రథమ బహుమతిని గెల్చుకుంది.

### తోటలు ఎండిపోకుండా కాపాడుకోవచ్చు!

సాధారణ డ్రిప్ వాడినప్పుడు చెట్టు/మొక్క దగ్గర ఉపరితలం నుంచి వేర్ల దగ్గరకు మట్టిని తడుపుకుంటూ నీరు వెళ్లాల్సి ఉంటుంది. 'స్వర్' భూగర్భ డ్రిప్ బాక్సులు ఏర్పాటు చేసుకుంటే ఆ అవసరం ఉండదు. నేరుగా వేర్లకే నీటి తేమను అందించవచ్చు. దీనివల్ల, నీటి వాడకం సగానికి సగం తగ్గిపోతుంది. మండు వేసవిలోనూ 3 నుంచి 5 రోజులకు ఒకసారి నీరిస్తే సరిపోతుంది. అడుగు లోతులో నీటి తేమ ఎంత ఉందో సెన్సార్ ఆధారంగా తెలుసుకుంటూ.. నీటి అవసరం ఉన్నప్పుడు మాత్రమే, తగినంత నీటి తేమను, నెమ్మదిగా అందించటం వీలవుతుంది. తద్వారా తక్కువ నీటితోనే పండ్ల, పూల తోటలను, కూరగాయ తోటలను అధిక వేడి, హీట్‌వేవ్ కష్టకాలంలోనూ రక్షించుకోవటానికి అవకాశం ఉంది. భూగర్భ డ్రిప్ బాక్సు ధర గతంలో రూ. 50 ఉండేది. ఇజ్రేల్ కంపెనీ సహాయంతో దీన్ని రూ. 25కి తగ్గించగలిగాం.

## బెంగళూరుని ముంచెత్తుతున్న వానలు.. 133 ఏళ్ల తర్వాత..



రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. దాంతో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో భారీగా వర్షాలు పడుతున్నాయి. ముఖ్యంగా కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ సహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. ఆదివారం పలు చోట్ల రాత్రి మొత్తం నిరంతరాయంగా వర్షం కురిసింది. కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో రికార్డు స్థాయి వర్షపాతం నమోదు అయ్యింది. గత 133 ఏళ్లలో ఎప్పుడూ లేనంత వర్షపాతం ఒక్కరోజే నమోదు కావడం గమనార్హం. బెంగళూరులో ఆదివారం వాన దంచికొట్టింది. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్లుగా వర్షం కురిసింది. వర్షంతో పాటు ఉరుములు, మెరుపులతో వర్షం పడటంతో నగర ప్రజలంతా ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. నగరంలోని రోడ్లు చెరువులను తలపించాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సరఫరాను కూడా అధికారులు నిలిపివేశారు. మరోవైపు ఈదురుగాలుల కారణంగా పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి పడ్డాయి. రోడ్లపై చెట్లు విరిగిపడటం రాకపోకలకు అంతరాయం కలిగింది. ఆదివారం ఒక్కరోజే నగరంలో 111.1 మిల్లీమిటీర్ల వర్షపాతం నమోదు అయ్యినట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఇంత భారీ మొత్తంలో వర్షపాతం నమోదు కావడం ఇదే తొలిసారి అని అధికారులు వెల్లడించారు. గతంలో 1891 జూన్ 16న బెంగళూరు నగరంలో 106.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. ఆ తర్వాత దానికి మించి వర్షపాతం జూన్ 3 ఆదివారం నమోదు అయ్యిందని పేర్కొన్నారు. ఇప్పుడా రికార్డు బద్దలయినట్లు చెప్పారు. ఇక రానున్న రోజుల్లో వర్షాలు కొనసాగుతాయని బెంగళూరు ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. జూన్ 5వ తేదీ వరకు వర్షాలు ఇదే విధంగా ఉంటాయని చెప్పారు. బెంగళూరు నగరానికి వాతావరణశాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## ఎగ్జిట్ పోల్స్‌పై సోనియాగాంధీ ఏమన్నారంటే..?!



ఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఎ, ఇండియా బ్లాక్‌లు గట్టిగా తలపడ్డాయి. ఈ ఎన్నికల్లో ఎన్‌డిఎ కంటే.. 'ఇండియా బ్లాక్'నే విజయం సాధిస్తుందని ఆశావహ దృక్పథంతో ఉంది. ఈ నేపథ్యంలో జూన్ 1వ తేదీన ఎన్‌డిఎ కూటమికి 350కి పైగా సీట్లు వస్తాయని, ఇండియా బ్లాక్‌కి 100 లేదా 150 సీట్లు వస్తాయని.. దీంతో మరోసారి ఎన్‌డిఎనే అధికారంలోకి వచ్చే అవకాశముందని ఎగ్జిట్ పోల్స్ సర్వేలు తెలిపాయి. ఈ నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు కాదు.. ఎవరు గెలుస్తారన్నది ఎన్నికల ఫలితాల దాకా వేచి ఉండాలని కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ అన్నారు. కాగా, ఈరోజు తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి 100వ జయంతి (జూన 3) వేడుక సందర్భంగా ఢిల్లీలోని డిఎంకె కార్యాలయానికి వెళ్లి సోనియాగాంధీ ఆయనకు నివాళులర్పించారు. సోనియాగాంధీతోపాటు ఇండియా బ్లాక్‌లోని మరికొన్ని పార్టీల నేతలు సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా, సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, సమాజ్‌వాది పార్టీ నేత రామ్ గోపాల్ యాదవ్‌లతోపాటు డిఎంకె పార్టీకి చెందిన సీనియర్ నాయకులు టిఆర్ బాలు, తిరుచ్చి శివ, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీలు డిఎంకె కార్యాలయంలో కరుణానిధికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ మీడియాతో మాట్లాడుతూ.. 'మనందరం వేచి ఉండాలి. ఎగ్జిట్‌పోల్స్‌కి వ్యతిరేకంగా ఎన్నికల ఫలితాలు ఉంటాయని మేము ఆశిస్తున్నాము. డాక్టర్ కలైంగర్ కరుణానిధి జయంతి వేడుకల సందర్భంగా నా సహచరులతో ఇక్కడికి రావడం ఆనందంగా ఉంది. నేను అనేక సందర్భాల్లో కరుణానిధిని కలిశాను. ఆయన చెప్పే సలహాలు, సూచనలు ఎంతో ప్రయోజనం కలిగించాయి. ఆయనను కలవడం అదృష్టంగా భావిస్తున్నా.' అని ఆమె అన్నారు.

## శ్రీలంకలో వరదలు - 14మంది మృతి



శ్రీలంక : శ్రీలంకలో నైరుతి రుతుపవనాల ప్రభావంతో సంభవించిన వరదలు మరియు కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటివరకు సుమారు 14 మంది మరణించినట్లు ఆ దేశ విపత్తు నిర్వహణ కేంద్రం తెలిపింది. ఆదివారం రాజధాని కొలంబో సమీపంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సభ్యులతో సహా కొందరు నీటిలో మునిగిపోయారు. 11 ఏళ్ల బాలిక, 20 ఏళ్ల యువకుడితో సహా మరికొందరు బురదలో సజీవ సమాధి అయ్యారని విపత్తు నిర్వహణ కేంద్రం తెలిపింది. మే 21న రుతుపవనాలు తీవ్రరూపం దాల్చడంతో ఏడు జిల్లాల్లో చెట్లు కూలిపోవడంతో మరో తొమ్మిది మంది వ్యక్తులు చనిపోయారని తెలిపింది. నీటిపారుదల మరియు జలవిద్యుత్ కోసం కాలానుగుణ రుతుపవనాల వర్షంపై ఆధారపడిన శ్రీలంకలో వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచం వేడెక్కి న అది తరచుగా వరదలను ఎదుర్కొంటుందని నిపుణులు హెచ్చరించారు. దేశంలోని 25 జిల్లాల్లో 20 జిల్లాలు భారీ వర్షాలకు ప్రభావితమయ్యాయని, ప్రధాన నదుల ఒడ్డున నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరికలు జారీ చేసినట్లు విపత్తు నిర్వహణ కేంద్రం తెలిపింది. కొలంబో యొక్క ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చే విమానాలు చిన్న విమానాశ్రయానికి మళ్లించబడ్డాయి. సోమవారం కూడా వర్షం కురిసే అవకాశం ఉన్నందున అన్ని పాఠశాలలను మూసివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. బలమైన గాలులు మరియు ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ కేంద్రం తెలిపింది. గత వారం, మునిగిపోయిన ఏనుగుల ఏడు మృతదేహాలను వన్యప్రాణుల అధికారులు కనుగొన్నారు.

## ఏపీలో తొలి ఫలితాలు వచ్చేది ఈ నియోజక వర్గాల్లోనే!




ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కౌంటింగ్ మంగళవారం జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా వివరాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కౌంటింగ్ రౌండ్‌ల సంఖ్యపై స్పష్టతనిచ్చారు. పార్లమెంట్ పరిధిలో గరిష్ఠంగా అమలాపురంలో 27 రౌండ్లు ఉంటాయన్నారు. అలాగే, కనిష్ఠంగా రాజమండ్రి, నర్సాపురంలో 13 రౌండ్లు ఉంటాయని చెప్పారు. అసెంబ్లీ పరిధిలో గరిష్ఠంగా భీమిలీ, పాణ్యంలో 26 రౌండ్లలో కౌంటింగ్ జరుగుతుందని ముకేశ్ కుమార్ మీనా వివరించారు. కనిష్ఠంగా కొవ్వూరు, నర్సాపురంలో 13 రౌండ్లు ఉంటాయని తెలిపారు. 13 రౌండ్లలో ముగిసే కౌంటింగ్ స్థానాల ఫలితాలు మొదట వస్తాయి. 26 లేదా 27 రౌండ్లలో జరిగే కౌంటింగ్ ఫలితాలు ఆలస్యంగా వస్తాయి. మొత్తం 3.33 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. 4.61 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని తెలిపారు. 26,473 మంది హెూమ్ ఓటింగ్ ద్వారా ఓటు వేశారన్నారు. 26,721 మంది సర్వీసు ఓటర్ లు కూడా ఎలక్ట్రానిక్ విధానంలో ఓటు వేశారని చెప్పారు. అన్ని జిల్లాల్లో కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. మంగళవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ మొదలవుతుందని తెలిపారు. ఆ తర్వాత 8.30 గంటలకు ఈవీఎంల కౌంటింగ్ మొదలవుతుందని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 ప్రాంతాల్లో 401 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ రోజున మద్యం దుకాణాలు ముసివేయాలని ఆదేశించినట్లు చెప్పారు. వదంతుల కట్టడికి చర్యలు చేపట్టామని అన్నారు. ఏజెంట్లు అల్లర్లు సృష్టించాలని ప్రయత్నం చేస్తే బయటకు పంపుతామని, కేసు పెట్టి జైలుకు కూడా పంపుతామని చెప్పారు.

# జల గరళం



ప్రాణాధారమైన తాగునీరు విషతుల్యంగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. రెండు నెలల క్రితం గుంటూరు నగరాన్ని వణికించిన కలుషిత తాగునీటి సమస్య ఇద్దరి ప్రాణాలను బలిగొంది. ఆ సంఘటన మరచిపోక ముందే తాజాగా విజయవాడలోనూ తాగునీరు కలుషితం కావడం, ఒకరిద్దరు మృత్యువాత పడినట్లు వస్తున్న వార్తలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. ఈ రెండు సంఘటనల్లోనూ అధికార యంత్రాంగం స్పందన అందుకు తగినట్లు లేకపోవడం విచారకరం! అటు గుంటూరులోనూ, ఇటు విజయవాడలోనూ స్థానిక ప్రజానీకం కలుషిత నీరు సరఫరా అవుతున్న విషయాన్ని అధికారుల దృష్టికి ముందుగానే తీసుకువెళ్లారు. రెండు చోట్లా ప్రజలు అస్వస్థతకు గురికావడం, ఆస్పత్రుల్లో చేరడం, ప్రాణాలు పోవడం వంటి సంఘటనలు చోటుచేసుకుని, నిర్లక్ష్యపు తీరుపై మీడియాలో దుమ్మెత్తిపోసిన తరువాతే వారిలో కదలిక కనిపించింది. అప్పటికే జరిగిన నష్టాన్ని పూడ్చలేము కదా! ప్రజల నుండి ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. జలం గరళంగా మారడంతో గుంటూరు నగరంలో 2018లో ఏకంగా 24 మంది మృతి చెందారు. వేలాది మంది అస్వస్థతకు గురయ్యారు. ఆ సంఘటన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో తాగునీటి వ్యవస్థ తీరుతెన్నులపై ప్రభుత్వం వివరాలు సేకరించింది. కానీ, చర్యలు మాత్రం శూన్యం! ప్రతి ఏడాదీ ఏదో ఒక స్థాయిలో రాష్ట్రంలోని ఏదో ఒక ప్రాంతంలో ఈ తరహా సంఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. అయినా, అధికార యంత్రాంగం పాఠాలు నేర్వకపోవడం దారుణం! తాజాగా కలుషిత నీటిబారిన పడిన విజయవాడ నగరంలోని 64 డివిజన్లలో సుమారు 1.40 లక్షల మంచినీటి కనెక్షన్లు ఉన్నాయి. తాగునీటిని సరఫరా చేసే పైపులైన్లన్నీ పాతకాలం నాటివి. వీటిలో కూడా డ్రైనేజి పైపులకు ఆనుకుని పోయే పైపులే ఎక్కువ! పైపులకు పెద్ద ఎత్తున లీకేజి సమస్యలు ఉన్నట్లు గతంలోనే గుర్తించారు. 2018 గుంటూరు విషాదం తరువాత అధికార యంత్రాంగం సేకరించిన వివరాల్లో ఈ పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నట్లు తేలింది. దాదాపుగా అన్ని నగరాలు, పట్టణాల్లోనూ మంచినీటి పైపులు పాతవని, మురుగునీటి పైపులు, కాలువల పక్కనుండి మంచినీటి పైపులు పోతున్నాయని, లీకేజీలు జరిగినప్పుడు మురుగునీరు మంచినీటితో కలుస్తోందని అధికారులు నిర్ధారించారు. నిర్ధారణైతే జరిగిందిగానీ, నివారణకు తీసుకున్న చర్యలు శూన్యం కావవడమే బాధాకరం! అప్పట్లోనే దాదాపుగా అన్ని పురపాలక, నగరపాలక సంస్థల నుండి తాగునీటి వ్యవస్థ మెరుగుదలకు వచ్చిన ప్రతిపాదనలు బుట్టదాఖలయ్యాయి. అంతకు మందు కూడా అనేక సార్లు ఈ తరహా ప్రతిపాదనలు పంపినట్లు కింది స్థాయి సిబ్బంది చెబుతున్నారు. ప్రభుత్వాలకు ప్రజల నుండి పన్నులు వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ మౌలిక వసతుల కల్పనపై లేకపోవడమే ఈ పరిస్థితికి కారణం. ప్రపంచబ్యాంకు వంటి విత్త సంస్థలు సైతం వీటిపై దృష్టి పెట్టకుండా, కార్పొరేట్లకు మేలు జరిగేలా చూస్తున్నాయి. మరోవైపు ఏజెన్సీ ప్రాంతంలో వాంతులు, విరేచనాలు, జ్వరాలతో ఆస్పత్రుల పాలవుతున్న వారి సంఖ్య పెరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మన్యం జిల్లాలో ఈ తరహా లక్షణాలతో వస్తున్న రోగులకు బెడ్‌లు చాలక, నేల మీదనే ఉంచి వైద్యం అందిస్తుండటం పరిస్థితి తీవ్రతకు నిదర్శనం. ఏజెన్సీ ప్రాంతంలో ఈ తరహా వ్యాధులు ప్రబలడానికి అనేక అంశాలతో పాటు నీటి కాలుష్యం కూడా కారణం. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే, రాబోయే రోజుల్లో ఎలా ఉంటుందన్న ఆందోళన స్థానిక గిరిజనుల్లో వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం రాజకీయ నాయకత్వం లేదు. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చి, కొత్త ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పడటానికి మరి కొంత సమయం పట్టవచ్చు. అప్పటి వరకు అధికార యంత్రాంగానిదే కీలక బాధ్యత! ఈ విషయాన్ని అత్యున్నత స్థాయి నుండి దిగువ స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ అధికారులు గుర్తించాలి. ముంచుకొచ్చే సమస్యలపై ఎప్పటికప్పుడే కదలి ప్రజలకు భరోసా ఇవ్వాలి. అదే సమయంలో పట్టణ ప్రాంతాలతో పాటు, మారు మూల గ్రామాల్లోనూ, ఏజెన్సీ ప్రాంతాల్లోనూ కొన్ని సీజనల్ సమస్యలు, వ్యాధులు తలెత్తుతున్నాయి. వాటిపై శ్రద్ధ పెట్టాల్సిన బాధ్యత అధికార యంత్రంగానిదే. ఏది ఏమైనా ప్రజలందరికీ రక్షిత నీటిని అందించడం ప్రభుత్వాల బాధ్యత. దాన్ని నెరవేర్చాలి.

# జనం..బతుకులు ముఖ్యం



మొన్నటిదాకా ఎన్నికల వేడితో హీటెక్కిన రాష్ట్ర రాజకీయాలు ఇప్పుడు 'చిహ్నాలు, గీతాల' పేరిట మరింత రంజుగా మారాయి. రాష్ట్ర అధికార చిహ్నాన్ని వీలైనంత తొందరగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దూకుడుగా వ్యవహరిస్తోంటే దాన్ని ఎలా మారుస్తారో చూస్తామంటూ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సవాళ్లు విసురుతోంది. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రభుత్వంతో ఆమోదించబడిన 'జయ జయహే తెలంగాణ స్వరకల్పనపై కూడా పెద్ద ఎత్తున దుమారం చెలరేగుతోంది. దానికి స్వరాలు సమకూర్చేం దుకు కీరవాణి కాకుండా తెలంగాణకు చెందిన సంగీత దర్శకులను ఎంపిక చేయొచ్చు కదా అంటూ కొందరు మండి పడుతున్నారు. ఈ రకంగా ఇటు అధికార పక్షం, అటు ప్రధాన ప్రతిపక్షం భావోద్వేగాలతో కూడిన సున్నిత అంశాలకు రాజకీయ రంగు పులిమాయి. మరోవైపు ప్రజల్ని ఏమార్చటంలో సిద్ధహస్తులైన కాషాయ దళపతులు రకరకాల కుయుక్తులు పన్నుతున్నారు. 'హైదరాబాద్ అంటేనే భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం' అనేది బండి సంజరు ఉవాచ. అయితే చార్మినార్ వయసెంతో, సంజరు చెప్పే ఆలయం వయసెంతో తెలిసిన మనుషులు, ఫొటోలున్నాయనే విషయాన్ని ఇక్కడ గుర్తెరగాలి. వాస్తవానికి తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముంగిట ఉన్న మనం ఆలోచించాల్సిందేమిటి..? పరిశీలించాల్సి దేమిటి? అన్న ప్రశ్న తలెత్తినప్పుడు కమ్యూనిస్టు అగ్రనేత పుచ్చలపల్లి సుందరయ్య చెప్పిన మాటలు గుర్తుకురాక మానవు. 'తినటానికి తిండి, కట్టుకోవటానికి బట్ట, తలదాచుకోవటానికి ఓ గూడు ఈ మూడింటినీ ప్రజలకు, ముఖ్యంగా పేదలకు అందించామా..? లేదా అన్నది పరిశీలించుకోవాలి' దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన చాలా ఏండ్ల తర్వాత అప్పటి పాలకులను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలివి. ఇప్పుడు తెలంగాణ ఏర్పడి పదేండ్లు పూర్తయిన క్రమంలో రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాయా..? వాటిని నెరవేర్చటంలో గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏ మేరకు చిత్తశుద్ధిని ప్రదర్శించాయన్నది గమనించాల్సిన అంశం. ఉమ్మడి రాష్ట్రంలో అనేక రంగాలు, శాఖల్లో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ వ్యవస్థ కొనసాగింది. నాటి పాలకులు దాన్ని పెంచి పోషించారు. రాష్ట్రాభివృద్ధిలో, ఉత్పత్తిలో కీలకంగా ఉండే కార్మికులకు కనీస వేతనాలు ఆనాడు అమలు కాలేదు. తెలంగాణ వస్తే కాంట్రాక్టు వస్తే ఉండబోదంటూ సెలవిచ్చిన గులాబీ దళపతి తర్వాత ఆ మాటే మరి చారు. కనీస వేతనాల జీవోపై మాట్లాడేందుకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వానికి మనసొప్పలేదు. దళితుల ఆర్థిక స్వావలంబనకు ఊతమిచ్చే మూడెకరాల పంపిణీ, నిరుద్యోగులకు భరోసానిచ్చే నిరుద్యోగ భృతి ఎప్పుడో అటకెక్కాయి. ఇవన్నీ కారు పార్టీ పాలనలోని వైఫల్యాల యితే ఇప్పుడు కాంగ్రెస్ గద్దెనెక్కిన తర్వాత రాష్ట్రంలో కరువు ఛాయలు అలుముకున్నాయి. భూగర్భ జలాలు అడుగంటి, తాగు, సాగు నీటికి కొరత ఏర్పడింది. రాష్ట్రవ్యాప్తంగా ఒకేతీరుగా లేకపోయినా అప్పుడప్పుడు కరెంటు కోతలు వెక్కిరిస్తున్నాయి. అకాల వర్షాల వల్ల రైతు పరిస్థితి దైన్యంగా మారింది. కల్లాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. నాయకుల 'ఉపన్యాసాల్లో' మాత్రమే పంటలకు మద్దతు ధరలు లభిస్తున్నాయి. ఈ యాసంగి నుంచే వరికి రూ.500 బోనస్ అనేది బోగస్గా మారింది. అనేక డిపార్టుమెంట్లలోని కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలంది ఐదారు నెలలైంది. నైరుతి రుతు పవనాలొస్తున్నాయనే చల్లటి కబుర్లు వినొస్తున్నా అందుకనుగుణంగా వ్యవసాయ శాఖ ప్రణాళికను సిద్ధం చేయలేదు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు ప్రజలు, ప్రజా సమస్యల పట్ల అనుసరించిన, అనుసరిస్తున్న తీరుకు, ఆయా పార్టీ విధానాలకు ఇవి కొన్ని మచ్చుతునకలు మాత్రమే. దీర్ఘకాలంలో రాష్ట్రానికి, ఇక్కడి ప్రజలకు అవసరమైన ఇలాంటి విషయాలను పక్కనబెట్టి చిహ్నాలు, గేయాల చుట్టూ రాజకీయాలను తిప్పటం, ఆ విధంగా తిప్పాలనుకోవటం బీఆర్ఎస్, కాంగ్రెస్లకే చెల్లింది. బాంచన్ కాల్మొక్త దొరా.. అన్న మట్టి మనుషులకు బందూకునిచ్చి, వారిలో పోరాటతత్వాన్ని, చైతన్యాన్ని రగిలించిన 'వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని' ఈ రెండు పార్టీలూ చిన్నదిగా చూడటం శోచనీయం. వాస్తవానికి ఆ పోరాటం జరిగుండకపోతే తెలంగాణ ప్రాంత ప్రజల పరిస్థితి ఇంకెన్నేండ్లపాటు ఇంకెంత దారుణంగా ఉండేదో..? రాష్ట్ర గీతంలో ఆ మహత్తర పోరాటానికి చోటుకల్పించటం పాలకుల కనీస ధర్మం. దీంతోపాటు పదేండ్ల మోడీ సర్కారు రాష్ట్ర విభజన హామీలను ఉల్లంఘించిన తీరును, తెలంగాణ పట్ల కేంద్రం వివక్షను ఎండగట్టేందుకు దశాబ్ది ఉత్సవాలు చక్కని వేదిక. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి, అర్థవంతమైన చర్చలకు ఆస్కారమివ్వాలి. తద్వారా సహేతు కమైన నిర్ణయాలు తీసుకోవాలి. అంతేతప్ప కాకతీయ తోరణం, చార్మినార్ తొలగింపు తదితర వాటి జోలికెళితే అవి అనవసర వివాదాలకు దారితీస్తాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. రాష్ట్ర చిహ్నాం విషయంలో ప్రభుత్వం తొందరపడొద్దు. అలాగాక రాజముద్రల చుట్టే కథ నడిపితే అది రేవంత్ సర్కారుకు శోభనివ్వదుగాక ఇవ్వదు.

# జాక్‌పాట్ సీఎంకు ఉద్యమ చరిత్ర తెలియదు

### విధ్వంస గాయాలు మాన్పుకున్నఘనకీర్తి తెలంగాణ సొంతం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాడు కూడా జై తెలంగాణ అనలేని మూరు?డు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు కూడా జై తెలంగాణ అనలేని మూరు?డు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మండిపడ్డారు. శుభాకాంక్షల సందేశంలోనూ జై తెలంగాణ అనలేదని, జాక్‌పాట్ ముఖ్యమంత్రి రేవంత్‌కు తెలంగాణ ప్రజల త్యాగాలు, ఉద్యమ చరిత్ర తెలియదని అన్నారు. తె లంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో జాతీయ పతాకాన్ని, పార్టీ జెండాను ఎగురవేసిన అనంతరం కేటీఆర్ మాట్లాడారు.

### ప్రజల ఆకాంక్షకు పురుడు పోసింది కేసీఆర్

'సీఎం రేవంత్ మూరు?డు.. దశాబ్ది ఉత్సవాలను కేవలం ఒక్క రోజుకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉంటే నెల రోజుల పాటు సంబురాలు నిర్వహించే వాళ్లం. మలిదశ ఉద్యమంతో 2001లో టీఆర్ఎస్‌తో కొత్త విప్లవాన్ని సృష్టించి చరిత్రను మలుపు తిప్పి తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్ పురుడు పోశారు. ఆధునిక భారత దేశం కళ్లారా చూసిన మరో స్వాతంత్ర్య పోరాటం తెలంగాణ ఉద్యమం. సబ్బండ వర్గాలు కొట్లాడి, పోట్లాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రం మనది. అమరుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసుకొని దశాబ్దం గడిచిన సందర్భమిది. 60 ఏళ్ల విధ్వంస గాయాలను పదేళ్ల వికాసంతో మాన్పుకున్న ఘనకీర్తి తెలంగాణ సొంతం. తెలంగాణ మరింతగా అభివృద్ధి చెంది దేశానికి ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నా.. 'అని కేటీఆర్ పేర్కొన్నారు.

### ఘనంగా వేడుకలు

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఉదయం 9 గంటలకు పార్టీ కార్యాలయానికి చేరుకున్న కేటీఆర్.. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేయడంతో పాటు అమరులకు నివాళి అర్పించారు. అనంతరం పార్టీ సీనియర్ నేతలతో కలిసి జాతీయ జెండా, పార్టీ జెండాను ఎగురవేశారు. తర్వాత ఉద్యమ జ్ఞాపకాలతో ఏర్పాటు చేసిన 'తెలంగాణ యాది'ఫోటో ఎగ్జిబిషన్‌ను తెలంగాణ అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య భార్య పద్మావతి, కూతురు ప్రియాంక చేతుల మీదుగా ప్రారంభించారు. ఉద్యమ ఘట్టాలతో పాటు పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు అద్దం పట్టే రీతిలో ఏర్పాటు చేసిన ఈ ఫోటో గ్యాలరీని కేటీఆర్ నేతలతో కలిసి సందర్శించారు.

### అమరులకు నివాళులర్పించిన కేసీఆర్

బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ ఆదివారం ఉదయం 11.30కు తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. పార్టీ నేతలు ఆయనకు గులాబీలతో స్వాగతం పలికారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన కేసీఆర్ అమరులకు నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో గంట 20 నిమిషాల పాటు సుదీర్ఘ ప్రసంగం చేశారు. రాష్ట్ర సాధన ఉద్యమ జ్ఞాపకాలను మననం చేసుకోవడంతో పాటు రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించే పంథాను వివరించారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆట పాటలతో హెూరెత్తించారు. సమావేశం ముగిసిన తర్వాత కళింగ భవన్‌లో కేటీఆర్ నేతలతో కలసి భోజనం చేశారు.

## 20 రోజుల్లో ఉద్ధవ్ బీజేపీలో చేరుతారు: మహారాష్ట్ర ఎమ్మెల్యే



ముంబై: అమరావతి సిట్టింగ్ ఎంపీ నవనీత్ రాణా భర్త, స్వతంత్ర ఎమ్మెల్యే రవి రానా శివసేన(ఉద్ధవ్ వర్గం) అధినేత ఉద్ధవ్ థాక్రేపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారోత్వం జరిగిన 20 రోజుల్లో ఉద్ధవ్ బీజేపీతో చేరుతారని జోస్యం చెప్పారు. జూన్ 20లోపు ఉద్ధవ్ వర్గం శివసేన ఎన్డీయే కూటమిలో చేరబోతుంని తెలిపారు. కాగా లోక్‌సభ ఎన్నికల ఫలితాలకు ఒక రోజు ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. భార్య నవనీత్ కౌర్‌తో ఎమ్మెల్యే రవి రానా 'నేను నమ్మకంగా చెప్పగలను. కేంద్రలో మోదీ మళ్లీ ప్రధాని అయిన 20 రోజుల్లో ఉద్దవ్ ఠాక్రే మోదీ ప్రభుత్వంలో కలుస్తారు. రాబోయే కాలం మోదీదే.. ఆ విషయం ఉద్దవ్‌కు కూడా తెలుసు. బాబాసాహెబ్ థాక్రే ఆలోచనలు ముందుకు తీసుకెళ్తేది మోదీనే. ఉద్దవ్ కోసం ప్రధాని మోదీ ఓ కిటికీ ఎప్పుడూ తెరిచే ఉంచుతారు. ఈ విషయం మోదీనే స్వయంగా చెప్పారు కూడా. బీజేపీలో చేరేందుకు ఉద్ధవ్ ఈ 'విండో'ను ఉపయోగించుకుంటారు' అని పేర్కొన్నారు. గతంలోనూ శివసేన, ఎన్సీపీ నుంచి ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ వైదొలుగుతారని తాను ఖచ్చితంగా చెప్పానని, తరువాత అదే జరిగిందని అన్నారు. కాగా ఎన్సీపీ వ్యవస్థాపకుడు, శరద్ పవార్‌తోపాటు ఉద్ధవ్ ఠాక్రేలను బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేలో చేరాని ఇటీవల మోదీ కోరారు. కాంగ్రెస్‌లో విలీనమై కనుమరుగవడం కంటే బీజేపీలో చేరడం మేలని అన్నారు. దివంగత బాలాసాహెబ్ ఠాక్రే పట్ల ఆయనకున్న ప్రేమ, ఆప్యాయతను తాను ఎప్పటికీ మరచిపోలేనని మోదీ అన్నారు.

## తాజ్ ఎక్స్‌ప్రెస్ లో మంటలు.. నాలుగు బోగీలు దగ్ధం



ఢిల్లీలోని సరితా విహార్ పోలీస్ స్టేషన్ సమీపంలో తాజ్ ఎక్స్‌ప్రెస్ లో మంటలు చెలరేగాయి. రైలులోని నాలుగు బోగీల్లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది 6 ఫైర్ ఇంజన్లతో ఘటనా స్థలానికి చేరుకుంది. రైల్వే డీసీపీ కెపిఎస్ మల్హోత్రా వివరాల ప్రకారం.. జూన్ 3వ తేదీ సాయంత్రం 4.41 గంటలకు రైలులో మంటలు చెలరేగినట్లు సమాచారం అందింది. అనంతరం ఐఓ అపోలో ఆసుపత్రి సమీపంలోని సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తాజ్ ఎక్స్‌ప్రెస్ రైలులోని మూడు కోచ్‌లు మంటల్లో చిక్కుకున్నట్లు ఘటనా స్థలంలో కనిపించింది. రైలు ఆగిపోయింది. ప్రయాణికులు ఇతర కోచ్‌లకు వెళ్లడం, రైలు దిగడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రస్తుతం రైల్వేశాఖ చర్యలు తీసుకుంటోంది. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. కాగా.. నిన్న పంజాబ్ లో ఓ రైలు ప్రమాదం చోటుచేసుకుంది. పంజాబ్‌లోని మాధోపూర్, సిర్హింద్ సమీపంలో రెండు రైల్వే గూడ్స్ రైళ్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రైలులోని ఇద్దరు డ్రైవర్లు గాయపడ్డారు. సిర్హింద్‌లోని మాధోపూర్ సమీపంలో తెల్లవారుజామున 3:30 గంటలకు రెండు గూడ్స్ రైళ్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఆ తర్వాత గూడ్స్ రైలు ఇంజిన్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు లోకో పైలట్లకు గాయాలయ్యాయి. ఇద్దరు లోకో పైలట్లను ఆసుపత్రిలో చేర్చారు. వీరిని శ్రీ ఫతేగర్ సాహిబ్ సివిల్ ఆసుపత్రిలో చేర్పించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో పాటియాలాలోని రాజిందర్ ఆసుపత్రికి తరలించారు. రైల్వే అధికారులు, రెస్క్యూ టీం ఘటనాస్థలికి చేరుకున్నాయి.ు

## సచివాలయంలోకి రాకపోకల మార్గాలలో స్వల్ప మార్పులు



హైదరాబాద్: సచివాలయంలోకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకపోకలు సాగించే మార్గాల విషయంలో అధికారులు స్వల్ప మార్పులు చేశారు. ఇప్పటి వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన ద్వారం నుంచి లోపలికి వచ్చేవారు.. ఇక నుంచి అధికారులు అందులో కొన్ని మార్పులు చేశారు. ఇప్పటి నుండి సీఎం కాన్వాయ్ వెస్ట్ గేట్ నుంచి లోపలికి వచ్చి నార్త్ ఈస్ట్ గేట్ గుండా బయటకు వెళ్లేటట్టు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు ప్రధాన గేటును మూసివేశారు. అంతేగాక ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల రాకపోకల అంశంలో కూడా పలు మార్పులు చేసినట్టు సచివాలయ అధికారులు తెలిపారు. ఇకనుండి ఐఏఎస్, ఐపీఎస్ ఉన్నతాధికారులు సౌత్ ఈస్ట్ గేట్ ద్వారా రాకపోకలు సాగిస్తారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సెక్రటేరియట్ రాకపోకలపై మార్పులు చేయడం ఇదే మొదటిసారి. గతంలో ముఖ్యమంత్రి కార్యాలయాన్ని మాత్రమే ఆరో అంతస్థు నుంచి తొమ్మిదో అంతస్థుకు మార్చాలని అధికారులు నిర్ణయించగా.. ప్రస్తుతం తొమ్మిదో అంతస్థులో దానికి సంబందించిన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.

## 5వ తేదీ నాటికి రాష్ట్రంలోకి నైరుతి!

**నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం**

**దీని ప్రభావంతో రానున్న రెండ్రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాలో వర్షాలు**

**జీహెచ్ఎంసీ, సమీప జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలకు అవకాశం**



హైదరాబాద్: నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్టు వాతావరణశాఖ సూచించింది. ఇది సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తున కేంద్రీకృతమైనట్టు వివరించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ వివరించింది. సోమవారం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మంగళవారం కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ప్రధానంగా యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణపేట, జోగులాంబగద్వాల, వనపర్తి జిల్లాల్లోని కొన్నిచోట్ల భారీ వర్షాలు నమోదు కావొచ్చని వివరించింది. రానున్న రెండ్రోజులు రాష్ట్రంలో సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. ఉత్తర ప్రాంత జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీ సెల్సియస్ అధికంగా నమోదు కావొచ్చని వివరించారు. ఆదివారం రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే... గరిష్ట ఉష్ణోగ్రత ఆదిలాబాద్‌లో 43.3 డిగ్రీ సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత నల్లగొండలో 25.2 డిగ్రీ సెల్సియస్ చొప్పున నమోదయ్యాయి. నైరుతి ఋతుపవనాలు ఆదివారం కేరళలోని మిగిలిన ప్రాంతాలు, తమిళనాడులోని మరికొన్ని ప్రాంతాలతోపాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లోకి ప్రవేశించినట్టు వాతావరణశాఖ తెలిపింది. రుతుపవనాల కదలిక చురుగ్గా ఉంటే ఈనెల 5వ తేదీ నాటికి తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉన్నట్టు వివరించింది.

# ఎన్నికల సమయానికి సుస్థిరత సాధించిన భారత ఆర్థిక వ్యవస్థ



లోక్‌సభ 18వ ఎన్నికల ప్రక్రియ ముగిసే సమయానికి భారత ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందనే అంశంపై మీడియాలో సమీక్ష జరుగుతోంది. కిందటి ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ దాదాపు 8 శాతం వృద్ధి రేటుతో 2024 ఎన్నికల సమయానికి సుస్థిరత సాధించిందని ఆర్థికవేత్తల అంచనా. ఇదే నిజమైతే ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఇండియా ప్రగతి అత్యంత వేగవంతంగా సాగినట్లేనని కూడా వారు భావిస్తున్నారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా హిందీ రాష్ట్రాల్లో నిరుద్యోగం కాస్త ఎక్కువగా ఉందనే ప్రచారం పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బాగానే వినిపించింది. ఆధునిక భారతంలో పట్టణ, నగర ప్రాంతాల్లోనే అన్ని విధాలా అభివృద్ధి కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని, మారుమూల ప్రాంతాల్లో వృద్ధి అంతగా లేదని కొందరు ప్రఖ్యాత ఆర్థిక శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. అయితే, గడిచిన పదేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ ఐదు స్థానాలు ఎగబాకి పది అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో అయిదో స్థానానికి చేరుకుంది. మరోసారి తమకు అధికారం అప్పగిస్తే దేశాన్ని మూడో స్థానానికి తీసుకెళతామని కూడా పాలకపక్షం ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రకటించింది. అగ్రశ్రేణి ఇకానమీగా అవతరించినప్పటికీ తలసరి ఆదాయం విషయంలో జీ-20 దేశాల్లో ఇండియా అట్టడుగున ఉందనే విషయాన్ని పాలకులు మరువకూడదని ఆర్థిక నిపుణులు కొందరు గుర్తుచేస్తున్నారు. ప్రపంచ దేశాల ఆర్థిక బలాబలాలను మదింపు చేసి, వాటి పరపతికి సంబంధించి రేటింగ్స్ ఇచ్చే ప్రఖ్యాత సంస్థ ఎస్ అండ్ పీ గ్లోబల్ ఈ నెలలో భారత సావరిన్ రేటింగ్ పరిస్థితిని 'సుస్థిర' (స్టేబుల్) నుంచి 'సానుకూల' (పాజిటివ్)గా అంచనావేసింది. బీబీబీ-రేటింగ్‌ను మాత్రం మార్చకుండా మెరుగైన భవిష్యత్తు ఉన్న దేశంగా ఇండియాను పరిగణిస్తోంది. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా విస్తరిస్తూ ముందుకు సాగడం వల్ల దాని పరపతిపై నిర్మాణాత్మక ప్రభావం ఉంటుందని ఎస్ అండ్ పీ పేర్కొంది.

### రిటైల్ ద్రవ్యోల్బణం ఇలా..

మార్చితో పోలిస్తే దేశంలో ఏప్రిల్ నెల వార్షిక రిటైల్ ద్రవ్యోల్బణం కాస్త తగ్గింది. కీలకమైన ఈ సూచిక రిజర్వ్ బ్యాంక్ లక్ష్యమైన 4%కు తగ్గకుండా కిందటి నెలలో 4.83% వద్ద నిలిచింది. వినియోగదారుల జీవన ప్రమాణాలను అధికంగా ప్రభావితం చేసే కీలకమైన ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం (ఫుడ్ ఇన్‌ఫ్లేషన్) మార్చితో పోలిస్తే ఏప్రిల్ నెలలో కొద్దిగా పెరిగింది (8.52% నుంచి 8.70%కు). 2023 నవంబర్ నుంచి ఫుడ్ ఇన్‌ఫ్లేషన్ 8%కి పైనే ఉంటోంది. సామాన్య, పేద ప్రజలకు అత్యంత కీలకమైన ఆహార పదార్థాల ధరల పెరుగుదల ఈ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ప్రధాన ప్రచారాస్త్రంగా మారింది. అందుకే, సాధారణ ఎన్నికలను, పేద, దిగువ మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర సర్కారు కిందటేడాది నుంచే ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది. దేశంలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడానికి గోధుమలు, బియ్యం, ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు విధించింది.

### అంతర్జాతీయ కంపెనీలకు ప్రోత్సాహకాలు

21వ శతాబ్దం మొదటి పాతికేళ్ల చివరిలోకి వచ్చిన ప్రస్తుత సమయంలో నిరుద్యోగం కూడా ఇండియాకు పెద్ద సమస్యగా మారింది. దేశంలో మార్చిలో 7.4%గా ఉన్న నిరుద్యోగిత రేటు ఏప్రిల్ నెలలో 8.1%కు పెరిగిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఇకానమీ (సీఎంఐఈ) అనే ప్రైవేట్ సంస్థ అంచనావేసింది. పట్టణ ప్రాంతాల్లో 19-29 ఏళ్ల యువతలో నిరుద్యోగం 2023 చివరి మూడు నెలలతో పోల్చితే స్వల్పంగా (16.5% నుంచి 17%కి) పెరిగిందని గణాంకాలు చెబుతున్నాయి. అయితే, అంతర్జాతీయరంగంలో ఇండియా పలుకుబడి చెప్పుకోదగ్గ రీతిలో పెరిగిందనే నిపుణులు అంచనావేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ బడా కంపెనీలను ఒక్క చైనా వైపే చూడకుండా ఇండియా రావాలని కోరుతూ ప్రోత్సాహకాలను అందిస్తానంటోంది. మొత్తంమీద భారత విదేశాంగ విధానం ఈ పదేళ్లలో చెప్పుకోదగిన విజయాలు సాధించిందని కాంగ్రెస్ పార్టీ సహా కొన్ని ప్రతిపక్షాలు అంగీకరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జూన్ మొదటి పక్షంలో కేంద్రంలో అధికారం చేపట్టే కొత్త ప్రభుత్వం దృష్టిపెట్టాల్సిన అంశాలు అనేకం ఉన్నాయి.

# కౌంటింగ్ లో రెప్పవాల్చొద్దు

**ఏజెంట్లు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి: సజ్జల**

**రూల్ ప్రకారం మనకి రావాల్సిన ప్రతి ఓటూ కచ్చితంగా దక్కాల్సిందే**

**ఎలాంటి తప్పు గుర్తించినా వెంటనే అధికారుల దృష్టికి తేవాలి**



అమరావతి: ఎన్నికల్లో డ్రామాలాడటం, తప్పుడు లెక్కలు చూపించడంలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు సిద్ధహస్తుడని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. కౌంటింగ్ సందర్భంగా ప్రత్యర్థుల కుట్రలపై అప్రమత్తంగా ఉండాలని, సంయమనం కోల్పోకుండా అనుక్షణం జాగ్రత్తగా వ్యవహరించాలని పార్టీ ఏజెంట్లకు సూచించారు. కౌంటింగ్ ప్రక్రియలో అనుసరించాల్సిన తీరుపై ఆదివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఏజెంట్లకు ఆయన వర్చువల్‌గా దిశానిర్దేశం చేశారు. 175 నియోజకవర్గాలకు చెందిన కౌంటింగ్ ఏజెంట్లు దీనికి హాజరయ్యారు. విశ్రాంత ఆర్డీవో ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి తదితరులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల ఏమన్నారంటే..

### రెచ్చగొట్టి ఏమార్చే యత్నాలు..

ప్రతీ ఓటు చాలా విలువైందనే విషయాన్ని ఏజెంట్లు మరచిపోవద్దు. ఎన్నికల నిబంధనల ప్రకారం మనకు రావాల్సిన ప్రతీ ఓటు పార్టీకి దక్కేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఏదైనా తప్పు జరిగితే వెంటనే అధికారుల దృష్టికి తేవాలి. పోస్టల్ బ్యాలెట్‌పై అధికారి సంతకం విషయంలో అనుమానం వస్తే వెంటనే స్పందించాలి. ప్రత్యర్థులు రెచ్చగొట్టి మీ దృష్టి మళ్లించేందుకు చేసే ప్రయత్నాలపై జాగ్రత్తగా ఉండాలి. కచ్చితంగా మనమే గెలుస్తున్నాం. జాతీయ మీడియా సర్వేలను చూస్తుంటే నవ్వు వస్తోంది. తమిళనాడులో ఓ పార్టీ 9 సీట్లలో పోటీ చేస్తే 14 చోట్ల గెలుస్తుందని చెప్పుకొచ్చాయి. ఇలా నాలుగైదు రాష్ట్రాల్లో తప్పుడు లెక్కలేసి బీజేపీ కూటమి గెలుస్తుందని చెబుతున్నారు. ఇలాంటి విద్యలు ప్రదర్శించటంలో చంద్రబాబును మించిన వారులేరు. ఈసీనే బెదిరించి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు.

### ఈవీఎంలపైనా జాగ్రత్త..

ఈవీఎంల కౌంటింగ్‌లో కూడా ధ్యాస పెట్టి జాగ్రత్తగా పరిశీలించాలి. మనకు వచ్చినవి, ప్రత్యర్థులకు వచ్చినవి, స్వతంత్ర అభ్యర్థులకు లభించిన ఓట్లను సరిగ్గా నమోదు చేసుకుని సంఖ్య సరిచూడాలి. వివరాలు నమోదు చేసుకోకుండా ప్రత్యర్థులు మన దృష్టి మళ్లించే ప్రయత్నాలు చేస్తారు. దీనిపై అప్రమత్తంగా ఉండాలి.

### పోస్టల్ బ్యాలెట్లపై న్యాయ పోరాటం..

కౌంటింగ్ రోజు కుట్రలకు కూటమి పథకం వేస్తోంది. మన ప్రత్యర్థులు వ్యవస్థల్లోకి చొరబడి అధికారులను వారికి అనుగుణంగా మలుచుకుంటున్న నేపథ్యంలో ఏజెంట్లు మరింత అప్రమత్తంగా ఉండాలి. కౌంటింగ్ వేళ మనసు లగ్నం చేసి పని చేస్తూ బ్యాలెన్స్ దెబ్బ తినకుండా చూసుకోవాలి. ఒకవేళ అక్కడ ఏదైనా పొరపాటు జరిగితే రికార్డు అయి తీరాలి. పోస్టల్ బ్యాలెట్ వద్ద సంక్లిష్ట ప్రక్రియ ఉంది. ఇన్ వ్యాలిడ్ ఓటు (చెల్లనివి) పొరపాటున కూడా వ్యాలిడ్ కాకూడదు. వ్యాలిడ్ ఓటు ఇన్ వ్యాలిడ్ అవ్వకూడదు. కౌంటింగ్ విధానంపై అనుమానాలున్నా, కూడికలో తేడా వచ్చినా మళ్లీ చూపించమని అడగవచ్చు. దీన్ని పట్టించుకోకపోతే అబ్జర్వర్ దృష్టికి తేవాలి. పోస్టల్ బ్యాలెట్ కవర్లపై గెజిటెడ్ అధికారి సంతకం చేసి స్టాంప్ వేయాలి. స్టాంప్ వేయకపోతే ఆయన ఎక్కడ పని చేస్తున్నారో స్వయంగా చేతిరాతతో రాసి సంతకం చేస్తే అనుమతించాలని ఈసీ సూచించింది. కానీ ఏపీ సీఈవో మాత్రం చేతితో డిజిగ్నేషన్ (హోదా) రాయకపోతే స్పెసిమన్ సంతకాలు కలెక్ట్ చేసి కౌంటింగ్ అధికారులకు ఇవ్వాలని, ఆ విధంగా చెక్ చేసుకోవాలని తాజాగా ఆదేశాలిచ్చారు. మరి ఈ సంతకం ఎవరిదని తెలుస్తుంది? దీనిపై పార్టీ తరపున అభ్యంతరం చెబుతున్నాం. దేశంలో ఎక్కడా లేని నిబంధన ఇక్కడ తెచ్చారు. దీనిపై మన పార్టీ న్యాయ పోరాటం చేస్తోంది. సుప్రీం కోర్టులో కేసు వేస్తున్నాం. ఏ తీర్పు వస్తుందనేది సోమవారం నాటికి తెలుస్తుంది. ఒకవేళ రిలీఫ్ వస్తే సంతకంతోపాటు డిటెయిల్స్ కానీ, సీల్ కానీ ఉండాల్సి ఉంటుంది. దీనిపై స్పష్టత రాగానే మళ్లీ తెలియజేస్తాం.

### బీజేపీ టార్గెట్‌కు అనుగుణంగా ఫిగర్స్

సర్వేల అడ్డగోలు లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యమేస్తుంది. సర్వే సంస్థలు జాతీయ స్థాయిలో బీజేపీకి 400 సీట్లు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నట్లుగా ఉంది. అందుకు అనుగుణంగా సర్వే లెక్కలు ఇచ్చుకుంటూ వెళ్లినట్లు కనిపిస్తోంది. ఇండియా టుడే సర్వే చూస్తే మరింత ఆశ్చర్యమేస్తుంది. పొత్తులో ఉంటే చాలు.. పోటీ చేసిన స్థానాల కన్నా ఎక్కువగా ఫలితాల్లో చూపారు. బిహార్‌లో అలాగే చేశారు. మనకు సంబంధించి రెండు ఇచ్చారు. ఒడిశాలో సున్నా ఇచ్చారు. బీజేపీ 400 సీట్ల టార్గెట్‌కు అనుగుణంగా ఫిగర్స్ ఇచ్చుకుంటూ వెళ్లారు. ఇలా చేసి ఈ రెండు రోజుల్లో వీళ్లు ఏం సాధిస్తారో అర్థం కావట్లేదు. ఈవీఎంలో నమోదైన వాటిని వీళ్లు ఏం చేయగలుగుతారు? అధికారంలో వాళ్ల చేతిలో ఉంది కాబట్టి కౌంటింగ్‌లో ఏమైనా మిస్‌యూజ్ చేయటానికి అవకాశం ఉందా? అనే డౌట్ వస్తోంది. వ్యవస్థలను మేనేజ్ చేసే చంద్రబాబుకి వాళ్ల జోడీ దొరికిన తర్వాత ఏమైనా చేసే అవకాశం ఉంది. ఎన్నికల కమిషన్ ద్వారా ఇబ్బందులు కల్పిస్తున్నారు. ఎదుటివారికి ఇబ్బందులు కలిగించడంలో చంద్రబాబు పీహెచ్‌డీ పొందారు కాబట్టి మనం చాలా చాలా అలర్ట్‌గా ఉండాలి. మన పార్టీ నేతలు కేంద్ర కార్యాలయం నుంచి ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు అందుబాటులో ఉంటారు.

# కనుల పండువగా సాంస్కృతిక మహోత్సవం



హైదరాబాద్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు ముగింపుగా ఆదివారం సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన తెలంగాణ సాంస్కృతిక మహోత్సవం కనుల పండువగా జరిగింది. వైవిధ్యభరితమైన తెలంగాణ సంస్కృతిని సమున్నతంగా చాటే కళాకారుల ప్రదర్శనలు.. 'జయజయహే తెలంగాణ'పూర్తి గీతం నేపథ్యంగా ఐదు వేల మందితో జరిగిన ఫ్లాగ్ వాక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం, గీత రచయిత అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణి, తెలంగాణ ఉద్యమకారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన స్టాళ్లను గవర్నర్, సీఎం సందర్శించారు.

### ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

తెలంగాణ అస్తిత్వాన్ని, వివిధ జిల్లాల వైవిధ్యాన్ని ఆవిష్కరిస్తూ రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళాకారులు కార్నివాల్ నిర్వహించారు. మహిళా కళాకారుల డప్పుదరువు, ఒగ్గుడోలు ప్రదర్శన, బోనాలు, పోతురాజులు, ఘట విన్యాసం, బైండ్ల జమిడికలు, చిందు యక్షగానం, బతుకమ్మలు, గుస్సాడీ, థింసా, శివసత్తులు, మాధురి, లంబాడా నృత్య ప్రదర్శనలతో కార్నివాల్ సాగింది. ప్రముఖ నృత్యకారిణి అలేఖ్య పుంజుల బృందం ప్రదర్శించిన తెలంగాణ నృత్య నీరాజనం ఆకట్టుకుంది.

### ఉద్వేగ భరితం 'జయ జయహే'గీతం

13.5 నిమిషాల నిడివితో ఉన్న 'జయ జయహే తెలంగాణ'పూర్తి గీతాన్ని ఈ సందర్భంగా విడుదల చేశారు. దీనిని వినిపిస్తున్న సమయంలో 5 వేల మంది పోలీసు శిక్షణ అభ్యర్థులు జాతీయ జెండాలతో 'ఫ్లాగ్ వాక్'చేశారు. అప్పటికే వర్షం మొదలైనా కవాతు విజయవంతంగా సాగింది. ఈ సమయంలో వేదికపై గీత రచయిత అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణిలను సీఎం సన్మానించారు.

### ఆటంకం కలిగించిన వర్షం

ట్యాంక్‌బండ్‌పై వేడుకలు మొదలైన కొంతసేపటికే వర్షం మొదలైంది. దీంతో వేడుకలకు వచ్చిన జనం ఇబ్బందిపడ్డారు. ఫ్లాగ్‌వాక్ సమయానికి వాన తీవ్రత మరింత పెరగడంతో ఇతర కార్యక్రమాలను హడావుడిగా ముగించాల్సి వచ్చింది. చివరిలో పది నిమిషాల పాటు బాణాసంచా పేల్చేందుకు ఏర్పాట్లు చేసినా.. వాన కారణంగా కొన్ని నిమిషాలకే పరిమితం చేశారు. మరోవైపు తమకు ఆహ్వానం ఉన్నప్పటికీ వేడుకల్లో పాల్గొనేందుకు పోలీసులు అనుమతించడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. పాస్‌లు లేనివారిని అనుమతించలేదని పోలీసులు తెలిపారు.

### ఢిల్లీలో రాష్ట్ర అవతరణ దినోత్సవాలు

న్యూఢిల్లీ: ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఆదివారం అమర వీరుల స్తూపానికి, అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌరవ్ ఉప్పల్ మాట్లాడుతూ.. పదేళ్లుగా తెలంగాణ ఎన్నో సవా ళ్లు, చిక్కుముడులు ఎదురైనా సమష్టిగా ఎదుర్కొని అనేక రంగాలలో ప్రగతి పథంలో నిలిచిందని తెలిపారు. వేడుకల్లో తెలంగాణ భవన్ మాజీ రెసిడెంట్ కమిషనర్ అశోక్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.